# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 303 | గురువారం 30 -10 -2025 | పేజీలు : 12 | వెల-3




# జల విలయం

## జలదిగ్బంధంలో ఉన్న ఒంగోలు

జిల్లాపై విరుచుకుపడిన మొంథా - 36గంటల్లో 18.4 సెం.మీ వర్షపాతం నమోదు - ఒంగోలులో 24 గంటల్లో 25.72 సెం.మీ వర్షం లైలా తుఫాన్ నాటికన్నా 3 సెం.మీ అధికం - తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో కుండపోత - పశ్చిమ ప్రకాశంలోనూ భారీ వర్షం - పొంగిపొర్లిన వాగులు, వంకలు - పలుచోట్ల నిలిచిన రాకపోకలు - ఉధృతంగా పాలేరు, ముసి, ఇతర వాగులు - నిండుకుండల్లా చెరువులు, అక్కడక్కడా గండ్లు - లక్ష ఎకరాల్లో నీట మునిగిన పంటలు - వందకుపైగా గ్రామాలు, కాలనీలు జలమయం - అనేకచోట్ల జలదిగ్బంధం, ఇళ్లలోకి నీరు 101 పునరావాస కేంద్రాలు ఏర్పాటు - ధ్వంసమైన రోడ్లు, అధ్వానంగా పారిశుధ్యం - విద్యుత్‌కు తీవ్ర అంతరాయం

2లో

# ఒకే డివిజన్‌లో అసెంబ్లీ స్థానం

పెద్ద నియోజకవర్గాలకు రెవెన్యూ డివిజన్ హెూదా!!

ఒకే డివిజన్ పరిధిలోకి ఉదయగిరి..

తిరుపతి జిల్లాలోకి నగరి..

మంత్రివర్గ ఉపసంఘం భేటీలో కీలక చర్చ.. డివిజన్లు, మండలాల మార్పుపై కసరత్తు.. మరింత అధ్యయనానికి రెవెన్యూ శాఖకు ఆదేశం

2లో



## తుపాను బాధితులకు ఆర్థికసాయం ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

మొంథా తుపాను బాధితులకు ఏపీ ప్రభుత్వం ఆర్థిక సాయం

పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి తొలి దశలో సాయం

ప్రతి వ్యక్తికి రూ.1000, కుటుంబానికి గరిష్ఠంగా రూ.3000

ఇళ్లకు వెళ్లే ముందు బాధితులకు నేరుగా నగదు అందజేత

విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ

గత వారం కోస్తాంధ్రను అతలాకుతలం చేసిన మొంథా

2లో



మొంథా తుపాను కారణంగా నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. తుపాను ప్రభావంతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారికి తక్షణ ఆర్థిక సాయం అందించాలని కీలక నిర?యం తీసుకుంది. ఈ మేరకు కేంద్రాల్లో ఉన్న ప్రతి వ్యక్తికి రూ.1,000 చొప్పున, ఒక కుటుంబానికి గరిష‘ంగా రూ.3,000 వరకు నగదు అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# మరో 48 గంటల పాటు

## అప్రమత్తంగా ఉండాలి: మంత్రి నారా లోకేశ్



మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో మంత్రి లోకేశ్ సమీక్ష

తుపాను సహాయక చర్యలపై దృష్టిసారించిన మంత్రి

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం

విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాపై ప్రత్యేక దృష్టి

ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచన

2లో

దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్న ఆదేశాలు

బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలని దిశానిర్దేశం

# హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు ప్రమాణం

## ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్



రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సమంతో ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం హైకోర్టులోని మొదటి కోర్టు హాల్‌లో సీజే ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు జస్టిస్ సుభేందు బదిలీకి సంబంధించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీచేసిన ఉత్తర్వులను

2లో

# అంతటా అలర్ట్!

2లో




## నష్టమొచ్చింది..కష్టమొచ్చింది!

జిల్లాపై తుఫాన్ ప్రభావం పడింది. తుఫాన్ తీరం దాటకముందే జిల్లావ్యా ప్తంగా పలు ప్రాంతాల్లో పంట తీవ్రంగా నష్టపోయింది. ఇళ్లు దెబ్బతిన్నాయి. జిల్లా లో ముంపు ప్రాంతా లుగా 9 గ్రామాలను గుర్తించారు. ఆయా గ్రా మాల్లో కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలిస్తు న్నారు. 67 కచ్చా ఇళ్లు శిథిలావస్థలో ఉన్నట్టు గుర్తించారు.జిల్లా వ్యాప్తంగా 214 పునరావాస కేం ద్రాలు ఏర్పాటు చేసి 264 కుటుంబాలకు చెందిన 912 మందిని తరలిం చారు. ఆయా కేంద్రాల వద్ద తహశీల్దార్లు,ఎంపీడీవోలు పర్య వేక్షిస్తున్నారు. జిల్లా లో ఇప్పటికే 14 ఇళ్లు దెబ్బ తిన్నాయి. 217 చెట్లు కూలిపోగా 21 చెట్లను వెంటనే తొలగించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 22 వేల ఇసుక బస్తాలు సిద్ధం చేశారు.అనపర్తిలో ఒక గ్రామం నుంచి పశువు

# మొంథా తుఫాను ప్రభావం...

## అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

రైతులకు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

2లో

మొంథా ప్రభావం అధికంగా ఉన్న జిల్లాలల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న సీఎం ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై హైడ్రా, జీహెచ్ఎంసీ వెంటనే స్పందించాలన్న ముఖ్యమంత్రి






# తస్మాత్ జాగ్రత్త!

2లో

# ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ సౌకర్యాలు

ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగుపరిచి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివ ృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాన్ని ప్రత్యేక యూనిట్‌గా తీసుకొని.. అక్కడి పాఠశాలల్లో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించి, అవసరమైన వసతులు కల్పించనుంది.

విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఐడీ కార్డులు

కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలు

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల అభివృద్ధిపై సర్కారు దృష్టి

ప్రయోగాత్మకంగా తొలుత కొడంగల్ నియోజకవర్గంలో పనులు - సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



# తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు సుడిగాలి పర్యటన...





మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే

కోనసీమ జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులను పరామర్శ

జెడ్ క్యాటగిరీ భద్రత లేకుండా సాధారణ వాహనంలో ప్రజల వద్దకు సీఎం

ముంపునకు గురైన పొలాల్లోకి వెళ్లి రైతులతో మాట్లాడి నష్టపరిహారంపై హామీ

తెల్లవారుజాము నుంచే అధికారులతో సమీక్షలు, 25 వేల మందితో టెలీకానారేన్స్

పర్యటన అనంతరం సచివాలయంలో మళ్లీ మంత్రులు, అధికారులతో సమీక్ష





మొంథా తుఫాను సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ప్రభావిత జిల్లాల్లో విస్త ృతంగా పర్యటించారు. ఏరియల్ సర్వే ద్వారా నష్టాన్ని అంచనా వేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కోనసీమ జిల్లాలో ఆయన పర్యటన సందరరేగా తన భారీ భద్రతను సైతం పక్కనపెట్టి సాధారణ వాహనంలో ప్రయాణించడం అందరి ద ృష్టిని ఆకర్షించింది.నిన్న రాత్రి 12 గంటలకు సచివాలయం నుంచి ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి... నేడు ఉదయం 5 గంటల నుంచే తుపాను సహాయక చర్యలపై ద ృష్టిసారించారు. 5:00 వివిధ వర్గాల నుంచి, ప్రసార మాధ్యమాల నుంచి వస్తున్న సమాచారం ఆధారంగా

2లో



పల్లె వెలుగు

గురువారం 30 -10 -2025

# తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు సుడిగాలి పర్యటన..

ఎప్పటికప్పుడు అధికారులను, ప్రభుత్వ విభాగాలను అలెర్ట్ చేస్తూ మొదలైన సీఎం చంద్రబాబు కార్యాచరణ. 9:00 %ూవీ%: ఉదయం 9 గంటలకు తుపాను ఎఫెక్ట్, రాష్ట్ర వ్యాప్త పరిస్థితిపై సీఎంవో, ఆర్టీజీఎస్ అధికారులతో చర్చ. 10:00 %ూవీ%: ఉదయం 10 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల మందితో టెలీకానారేన్స్ నిర్వహణం... ఆయా ప్రాంతాల్లో గ్రామ స్థాయి పరిస్థితులపై ఆరా. తుపాను సమయంలో ప్రాణ, ఆస్తినష్టం తగ్గించడానికి తీసుకున్న చర్యలపై అధికారులతో మాట్లాడిన సీఎం... నేటి ప్రణాళికపై అధికారులు, మంత్రులతో చర్చ. ఫీల్డ్ లో ఉండి చాలా ఎఫెక్టివ్ గా పనిచేశారంటూ టెలీకానారేన్స్ లో అధికారులు, ఉద్యోగులు, మంత్రులు, ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి అభినందన 11:00 %ూవీ%: తుపాను బాధితులకు బియ్యం, నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందించే విషయంపై సమీక్ష. బాధిత ప్రజలను ఆదుకోవాలని అధికారులకు ఆదేశం. 12:30 %ూవీ%: అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వేకు వెళ్లిన సీఎం చంద్రబాబు. పల్నాడు, బాపట్ల, కృషా?, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాల్లో ఏరియల్ సర్వే ద్వారా ఆయా ప్రాంతాల్లో తుపాను ప్రభావం పరిశీలన. చిలకలూరిపేట, పరుచూరు, చీరాల, బాపట్ల, నాగాయలంక, మచిలీపట్నం, కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడరేవు వరకు ఏరియల్ విజిట్. 2:00 %ూవీ%: దాదాపు గంటన్నర పాటు ఏరియల్ విజిట్ అనంతరం అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడరేవుల హెలిపాడ్ వద్ద ల్యాండ్ అయిన చంద్రబాబు. 2:15 %ూవీ%: జెడ్ క్యాటగిరీ స్థాయి భద్రత లేకుండా, బుల్లెట్ ప్రూఫ్ వాహనం లేకుండా, సాధారణ వాహనంలో పూర్తి స్థాయి సెక్యూరిటీ లేకుండా ముఖ్యమంత్రి పర్యటన. ఓడరేవుల సమీపంలోని పునరావాస కేంద్రంలో దాదాపు అరగంట సేపు తుపాను బాధితులతో మాట్లాడి వారి సాధకబాధకాలు, అందుతున్న సౌకర్యాలను అడిగితెలుసుకున్న ముఖ్యమంత్రి. తుపాను బాధిత ప్రజలకు నిత్యావసరాలు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు. అనంతరం అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి పిల్లలతో ముచ్చటించిన ముఖ్యమంత్రి 3:00 %ూవీ%: అరగట్ల పాలెం, బెండమూరు లంకలో నీటి మునిగిన పొలాలను స్థానికులతో కలిసి పరిశీలించిన ముఖ్యమంత్రి. రైతులకు జరిగిన నష్టానికి పరిహారంపై హామీ. పొలంలోకి వెళ్లి అన్నదాతలతో చర్చించిన సీఎం 4:30 %ూవీ%: క్షేత్ర స్థాయి పర్యటన అనంతరం మళ్ళీ హెలికాప్టర్ లో తిరుగు ప్రయాణమైన సీఎం. తిరుగు ప్రయాణంలో కోనసీమ జిల్లాలోని కాత్రేనికోన, అమలాపురం, అంబాజీ పేట, మండపేట, రాయవరం, ఏలూరు జిల్లా ముదినేపల్లి గ్రామాల్లో తుపాను ప్రభావం, పంట నష్టాన్ని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన ముఖ్యమంత్రి. 5:30 %ూవీ%: ఏరియల్ విజిట్ ముగించుకుని నేరుగా సచివాలయం సమీపంలోని హెలిపాడ్ వద్ద ల్యాండ్ అయిన సీఎం చంద్రబాబు. 6:00 %ూవీ%: సచివాలయ రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ నుంచి మంత్రులు, అధికారులతో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, పంట నష్టం, బాధిత కుటుంబాలకు అందుతున్న ప్రభుత్వ సాయంపై సమీక్ష. తన ఏరియల్ విజిట్ లో గమనించిన అంశాలు, బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అందించాల్సి సాయంపై అధికారులతో చర్చ.

# జల విలయం

గతంలో అనేక తుఫాన్లు జిల్లాపై చూపిన ప్రభావంతో పోల్చితే మొంథా సైలెంట్ కిల్లర్గా నష్టపర్చింది. సమీప ప్రాంతంలో తుఫాన్ తీరం దాటకపోయినప్పటికీ ఊహించని రీతిలో తెరపి లేకుండా 36గంటలు జోరువాన కురిసింది. సోమవారం సాయంత్రం ఐదు గంటల నుంచి బుధవారం ఉదయం వరకు ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లు వర్షం కురుస్తూనే ఉంది. ప్రత్యేకించి మంగళవారం మధ్యాహ్నం నుంచి బుధవారం ఉదయం వరకు తెరిపనేది లేదు. అలా 36 గంటల్లో జిల్లాలో 18.4 సెం.మీ వర్షపాతం నమోదు కాగా బుధవారం ఉదయానికి గడిచిన 24 గంటల్లోనే 16.33 సెం.మీ వర్షపాతం నమోదైంది. ఒంగోలులో అయితే ఈ 24 గంటల్లో ఏకంగా 25.72 సెం.మీ కురిసింది. గతంలో సంభవించిన లైలా తుఫాన్ రోజు కురిసిన వర్షం కన్నా ఈసారి మరో 3 సెం.మీ అధికంగా పడింది. అలాగే ఒంగోలు, కొండపి, సంతనూతలపాడు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లోనూ 20 నుంచి 25 సెం.మీ కురిసింది. ఒక్క దోర్నాల మినహా మిగతా అన్ని మండలాల్లో 10సెం.మీ కన్నా అధికంగానే వర్షపాతం నమోదైంది.

**ఎటుచూసినా నీరే..** కొన్ని ప్రాంతాల్లో భారీగా, మరికొన్ని ప్రాంతాల్లో కుండపోతగా వర్షం కురవడంతో జిల్లా మొత్తం జలమయమైంది. ఇటీవలి అల్పపీడన ప్రభావంతో నాలుగైదు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసి నీటి వనరులు అన్నీ దాదాపు నిండి ఉన్నాయి. ఈ సమయంలో మొంథాతో మళ్లీ కుండపోత వాన కురవడంతో నదులు, వాగులు, వంకలు, చెరువులు ఇతరత్రా అన్ని వనరుల్లోకి వచ్చిన నీరు వచ్చినట్లు రోడ్లు, కాలువలు, పొలాలపైకి ప్రవహించింది. గిద్ద లూరు సమీపంలో నల్లమల అడవుల నుంచి ప్రారం భమయ్యే గుండ్లకమ్మ నదికి అనేక చోట్ల భారీగా వరదనీరు వస్తూ గుండ్లకమ్మ ప్రాజెక్టుకు వరద పోటె త్తింది. ఇప్పటికే గుండ్లకమ్మ నిండుకుండలా ఉండగా బుధవారం గతంలో ఎన్నడు లేనంతగా వరద ఉద ృతి వచ్చింది. సుమారు 80వేల క్యూసెక్కుల నీరు ఎగువ నుంచి వస్తుండగా 12 గేట్లు ఎత్తి మొత్తం దిగువకు వదిలారు. ప్రాజెక్టు నుంచి ఇటీవలి కాలంలో అంత నీరు వదలడం ఇదే కాగా దిగువ ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఇక రామతీర్థం, కంభం చెరువులతో సహా జిల్లాలోని వందలాది చిన్న, పెద్ద చెరువులు నీటితో తొణికిసలాడుతున్నాయి. ఐదేళ్ల తర్వాత కంభం చెరువు నిండి అలుగు పారింది. పూర్తిస్థాయిలో నిండిన తర్వాత కూడా వర్షపు నీరు రావడంతో పలుచోట్ల చెరువులకు గండ్లు పడటం లేదా అలుగుల నుంచి భారీగా నీరు వదలడంతో పొలాల్లోనూ, దిగువ ప్రాంత రోడ్లను ముంచెత్తాయి. ఒంగోలు నగర పరిధిలోని పేర్నమిట్ట చెరువుకు గండిపడింది. పెద్దదైన సంతనూతలపాడు చెరువుతోపాటు జిల్లాలోని అనేక చెరువులు నిండి అలుగులు పారాయి.

**స్తంభించిన జనజీవనం** జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 50కిపైగా వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. వీటితోపాటు మరోవైపు చెరువులు నిండి భారీగా వర్షపు నీరు రోడ్లు, పంట పొలాల్లోకి పోవడంతో ఇటు రవాణాకు తీవ్ర ఆటంకంతోపాటు, అటు వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. సంతనూతలపాడు, పేర్నమిట్ట వద్ద చెరువు నీరు రోడ్లపైకి రావడంతో ఒంగోలు-కర్నూలు రహదారిలో ట్రాఫిక్ గంటల కొద్దీ నిలిచిపోయింది. స్వయంగా ఎస్పీ రంగంలోకి దిగి చర్యలు చేపట్టాల్సి వచ్చింది. అలాగే దర్శి నియోజకవర్గంలోని చిలకలేరు, దోర్నపు వాగులు, ఒంగోలు పరిసరాల్లోని ముదిగొండి, నల్లవాగు, అట్లేరువాగు, కొత్తపట్నం వాగు, ఎమిలేరువాగు, పశ్చిమప్రాంతంలోని సగిలేరు, రాళ్లవాగు, నల్లవాగు, పల్లెకంటేరు వాగు, బట్టువారిపల్లె వాగు, వారంపల్లి వాగు తదితరాలు పొంగి ప్రవహించాయి. ముసి కూడా ఉగ్రరూపం దాల్చింది. ఇతర అనేక వాగులు పొంగడంతో దాదాపు 50 రూట్లలో రవాణాకు తీవ్ర ఆంతరాయం ఏర్పడింది. ఒంగోలు నుంచి కొత్తపట్నం, ఒంగోలు-కర్నూలు, ఎన్జీపాడు-తిమ్మనపాలెం, ఉప్పుగుండూరు-ముప్పాళ్ళ, టంగుటూరు-కొండపి, ఎస్ఎన్పాడు -కొండపి, తాళ్ళూరు- గంగవరం, దర్శి-అద్దంకి, కంభం-రాచర్ల, మార్కాపురం-పొదిలి, గిద్దలూరు-పోరుమామిళ్ల ఇలా అనేక రూట్లలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగింది.

**విరిగిపడ్డ చెట్లు, స్తంభాలు** జిల్లావ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో చెట్లు విరిగిపడ్డాయి. స్తంభాలు నేలకూలాయి. దీంతో విద్యుత్ సరఫరా గంటల కొద్దీ నిలిచిపోయింది. మంగళవారం రాత్రి చాలా ప్రాంతాలు అంధకారంలోనే ఉండిపోయాయి. వెలిగొండ ప్రాజెక్టు తీగలేరు కాలువకు చెరువు నీరు పోటెత్తడంతో అది తెగిపోయి వెలిగొండ సొరంగాలలోకి నీరు చేరింది. దీంతో సొరంగాలలో లైనింగ్ పనులు చేస్తున్న కార్మికులను కృషా?నది వైపున కొల్లంవాగు ప్రాంతానికి తరలించారు. అక్కడి నుంచి బోట్ల ద్వారా శ్రీశైలం చేర్చారు. మరోవైపు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు కాలనీలు, గ్రామాలు జలమయమయ్యాయి. ఒక్క ఒంగోలు నగరంలోనే దాదాపు 20కాలనీలు ఇలా నీటిలో మునిగాయి. జిల్లావ్యాప్తంగా వందకుపైగా గ్రామాలు, కాలనీలు మునిగాయి. వేలాది ఇళ్లలోకి నీరు చేరింది. 101 పునరావాస కేంద్రాలను ఎక్కడికక్కడ ఏర్పాటు చేసిన అధికారులు వాటిలో 4,791 మందికి ఆశ్రయం కల్పించారు అనేక ప్రాంతాల్లో వర్షాల ధాటికి ఇళ్లు ప్రహరీలు కూలాయి. నాగులుప్పలపాడు మండలంలోని మద్దిరాల-ముప్పాళ్ల, టంగుటూరు మండలంలోని మర్లపాడు, ఇతర అనేక గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి.

**తీవ్రంగా దెబ్బతిన్న పంటలు** మొంథా తుఫాన్ జిల్లా రైతాంగాన్ని తీవ్రంగానే నష్ట పర్చింది. దాదాపు లక్ష ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో మూడున్నర లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేయగా ఇంకా పదిశాతం కూడా ఇళ్లకు చేరలేదు. లక్ష ఎకరాల్లో పత్తి, మిర్చి, కంది, పొగాకు, సజ్జ, వరి, మొక్కజొన్న, జొన్న, బొప్పాయి, ఇతర కూరగాయల పంటలు నీట మునిగాయి. దాదాపు రూ.250 కోట్ల మేర పెట్టుబడులు, రాబడులను రైతులు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. కాగా వర్షం తెరపివ్వడంతో తక్షణ సహాయక చర్యలను బుధవారం అధికారులు ముమ్మరం చేశారు. పలుప్రాంతాల్లో నిలిచిన ట్రాఫిక్ పునరుద్ధరణ, గండ్లు పూడ్చివేత, జలమయమైన కాలనీల ప్రజలను పునరావాస చర్యలు వేగవంతం చేశారు. కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు నేతృత్వంలో సహాయక చర్యలు ముమ్మరంగా సాగాయి. మంత్రి డాక్టర్ స్వామి, ఎమ్మెల్యేలు ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యలను పర్యవేక్షించి ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా గుండ్లకమ్మకు వరద పోటెత్తి 12 గేట్లు ఎత్తడంతో ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్‌తో కలిసి కలెక్టర్ ప్రాజెక్టును సందర్శించి అధికారులతో సమీక్షించారు. దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.

## భారీ వర్షాల కారణంగా కూలినశ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పురాతన గృహాన్ని గురువారం రాత్రి పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




**కడప చీఫ్ బ్యూరో అక్టోబర్ 29 పల్లె వెలుగు** బ్రహ్మం స్వామి గృహాన్ని స్వామిఅధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్.లి రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు, మఠం నిర్వాహకులు, బ్రహ్మం స్వామి స్వామిగృహ సంరక్షకులతో బ్రహ్మం స్వామి గృహం స్వామిగురించి అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్. 1978-79 మధ్య కాలంలో బ్రహ్మంగారి గృహాన్ని మట్టి, పలకరాయి, చెక్క స్తంభాల ఆధారంతో నిర్మించడంతో.. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల వల్ల చెక్కస్తంభాలు కృంగిపోయి.. ఈ మట్టి నివాసం కూలిపోయిందని తెలిపిన జిల్లా కలెక్టర్.లి ఇంటాక్ సంస్థ వారి సహకారంతో.. పూర్వపు ఉనికి కోల్పోకుండా, భక్తుల మనోభావాలు నొచ్చుకునే అవకాశాలు లేకుండా, అదే మెటీరియల్ తో ప్రత్యేక ఆర్కిటెక్చర్ల, ధార్మిక పరిషత్ సలహాలు, సూచనల మేరకు... కూలిన ఇంటి పునర్నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపిన జిల్లా కలెక్టర్.లి ఈ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ తోపాటు హాజరైన బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, బి.మఠం తహశీల్దార్ కార్తీక్, ఇండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు అధికారులు తదితరులు.




# నిండా ముంచిన తుఫాను.

## వరద నీటితో పంటలు నేలమట్టం. ఇండ్లలోకి ప్రవహించిన వరద నీరు. స్తంభించిన రాకపోకలు, ప్రయాణీకుల ఇక్కట్లు. అధికారుల నిత్య పర్యవేక్షణ.




**కేసముద్రం, 29 పల్లె వెలుగు** బుధవారం ప్రారంభమైన తుఫాను ప్రభావం మండలంలో తీవ్ర చూపింది. తీవ్రంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద నీరు రోడ్లపై నుండి ప్రమాదకర పరిస్థితుల్లో ప్రవహిస్తుంది. ప్రధాన వాగుల వద్ద అధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. వరద నీరు పంట పొలాలను పూర్తిగా నేల మట్టం చేశాయి. వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. వరద ప్రవాహంతో చెరువులు, కుంటలు నీటితో పూర్తిగా నిండి, అలుగులు పోయడమే కాకుండా చెరువు కట్టలకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొంది. తుఫాన్ ప్రభావంతో వీస్తున్న గాలులకు రోడ్లపై చెట్లు పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కేసముద్రం నుండి వరంగల్, మహబూబాబాద్ వెళ్లే దారులలో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. అధిక వర్షాల వల్ల పలు రైళ్లను అధికారులు రద్దు చేయగా కొన్నింటిని దారి మళ్లించారు. గ్రామాలలో ఇండ్లలోకి చేరిన వరద నీటిని మోటారు సహాయంతో బయటికి పంపిస్తున్నారు. అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా లోని అన్ని విద్యా సంస్థలకు, పాఠశాలలు, కాలేజీలకు, బుధవారంతో పాటు గురువారం కూడా అధికారులు సెలవులు ప్రకటించారు. అత్యవసరం ఉంటే తప్ప బయటికి రావద్దని, ఇంటివద్ద చిన్న పిల్లలు, వృద్ధుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారుకు కోరారు. రోడ్లపై పడిన చెట్లను, వరద ప్రవాహానికి అడ్డుగా ఉన్న చెత్తను అధికారుకు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. రాత్రి 10 గంటల వరకు మహబూబాబాద్ జిల్లాలో 160.8 మిమీ, కేసముద్రం మండలంలో 114.3 మిమీ వర్షపాతం నమోదు అయినట్లు అధికారుకు తెలిపారు. తుఫాన్ తెలంగాణకు కేంద్రీకృతం కావడంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలను కోరారు. అలాగే అధికారులు తమ పరిధిలో ఎప్పుడూ అందుబాటులో ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.




# ఒకే డివిజన్‌లో అసెంబ్లీ స్థానం

ప్రాంతాల మధ్య సమతౌల్యం, ఆర్థిక, సామాజిక అంశాలను ప్రామాణికంగా తీసుకుని జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కసరత్తు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర?యించింది. ప్రస్తుతం ఈ దిశగా మరింతగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని, అందులో ప్రజాప్రతినిధులు, ప్రాంతాల ఆకాంక్షలు ప్రతిబింబించాలని రెవెన్యూ శాఖను ఆదేశించింది. ప్రత్యేకించి ఒక అసెంబ్లీ నియోజకవర్గం ఒకే రెవెన్యూ డివిజన్‌లో ఉండేలా కసరత్తు చేయాలని దిశానిర్దేశం చేసింది. దాని నివేదిక ఆధారంగా కొత్త డివిజన్ల ఏర్పాటుపై ప్రతిపాదనలు చేయనుంది. వీలైనంత త్వరగా రిపోర్టు సిద్ధం చేస్తే మరోసారి సమావేశమవ్వాలని నిశ్చయించింది. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఉపసంఘం బుధవారం సాయంత్రం అమరావతి సచివాలయంలో సమావేశమైంది. మంత్రులు పి.నారాయణ, నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ తదితరులు హాజరయ్యారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు, మార్గదర్శకాల నేపథ్యంలో ఆ శాఖ జిల్లా, డివిజన్ల కూర్పుపై ఓ నివేదికను ఉపసంఘం ముందుంచింది. ఎన్ని కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలో ఇప్పటికే స్పష్టత వచ్చినందున.. ఉపసంఘం బుధవారం ప్రధానంగా రెవెన్యూ డివిజన్లు, అసెంబ్లీ నియోజకవర్గాలపై చ ర్చించింది.

# మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి నారా లోకేశ్

మొంథా తుపాను తీరం దాటిన నేపథ్యంలో, ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. తుపాను అనంతర పరిస్థితులపై విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో టెలీకానారేన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో హోంమంత్రి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. తుపాను నష్టం, సహాయక చర్యలపై లోకేశ్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందరరేగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "రాబోయే 48 గంటల పాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలి. భారీ వర్షాల కారణంగా రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ చర్యలు తీసుకోవాలి" అని ఆదేశించారు. పంట నష్టం అంచనాలను వెంటనే రూపొందించాలని, దెబ్బతిన్న పంటలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని లోకేశ్ సూచించారు. మొంథా తీవ్ర తుపాను కారణంగా సంభవించిన ప్రాణ నష్టం, దెబ్బతిన్న నిర్మాణాలపై పూర్తి నివేదిక అందించాలని కోరారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న వంతెనలు, కల్వర్టులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చెరువులు, కుంటలు, కాలువ గట్లను పటిష్టపరిచేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

# తుపాను బాధితులకు ఆర్థికసాయం ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

ఈ విషయంపై విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల నుంచి బాధితులు తమ ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో ఈ నగదును నేరుగా అందించాలని స్పష్టం చేశారు. మూడు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్న కుటుంబాలకు రూ.3,000 సాయం అందుతుంది. ఈ తక్షణ సాయం బాధితుల రోజువారీ అవసరాలకు, అత్యవసర ఖర్చులకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. కోస్తాంధ్రను మొంథా తుపాను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం ఇప్పటికే ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పిస్తోంది. తాజాగా ప్రకటించిన ఆర్థిక సాయం బాధితులకు కొంత ఊరట కలిగించే అంశం. అయితే ఇది కేవలం తక్షణ సాయం మాత్రమేనని, ఆస్తి నష్టానికి సంబంధించి పూర్తిస్థాయి పరిహారం అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. బాధితులు తమ స్థానిక అధికారుల ద్వారా ఈ సాయం పొందవచ్చని అధికారులు సూచించారు. తుపాను ప్రభావిత ప్రజలు తిరిగి సాధారణ జీవితం గడిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. బాధితుల పూర్తి వివరాలు, పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేస్తున్నారు.

# మొంథా తుఫాను ప్రభావం... అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాయుగుండం ప్రభావంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని, వారికి దిశానిర్దేశం చేశారు . వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. తుపాను ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు ప్రమాణం

హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వైవీఎస్బీజీ పార్థసార?థి చదివి వినిపించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జస్టిస్ సుభేందు కుటుంబసభ్యులు, అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అదనపు ఏజీ సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ, అదనపు సొలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు ద్వారకానాథరెడ్డి, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి, రిజిస్ట్రార్‌లు, హైకోర్టు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది హాజరయ్యారు.

# అంతటా అలర్ట్!

లను తరలించడానికి గుర్తిం చారు.జిల్లా వ్యాప్తంగా 139 గ్రామాల్లో 6170.1 హెక్టార్ల వరి పంట నేలకొరిగిందని, 80.2 హెక్టార్ల పంట నీట మునిగి పోయిందని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు తెలిపారు. అపరాల పంటలు మొత్తం 799 హెక్టార్లలో మునిగిపోయినట్టు చెప్పారు.

# తస్మాత్ జాగ్రత్త!

నగరంలో వాట్సాప్ గ్రూపుల ద్వారా 'ఆర్‌టీఓ చలాన్' పేరుతో ఒక మెసేజ్ వైరల్ అవుతోంది. "మీ వాహనంపై ఈ-చలాన్ జనరేట్ అయింది. వెంటనే చెక్ చేసుకోండి. లేదంటే మీపై కోర్టులో ఎఫ్ఐఆర్ నమోదు అవుతుంది. దీంతో పాటు వచ్చిన 'ఆర్‌టీఓ ఏపీకే'(ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజ్) ఇన్‌స్టాల్ చేసుకొని చలానా చెక్ చేసుకొండి... ఫ్రమ్, ఆర్‌టీఓ ఆఫీస్" అంటూ మెసేజ్ వస్తోంది. దాంతో పాటే 'ఈ-చలాన్ ఆర్‌టీఓ... ఏపీకే' అని వస్తోంది. చలానా ఎక్కడ పడింది?, ఎంత వేశారు?... తెలుసుకోవాలన్న ఆత్రంతో పొరపాటున ఆ అప్లికేషన్ ఓపెన్ చేస్తే ప్రమాదమే. అది అనేక పర్మిషన్లు అడుగుతుంది. అవన్నీ ఓకే చేసుకుంటూ పోతే...'వలంటీర్స్ గ్రూపు' అని ఒకటి ఆటోమేటిక్‌గా మొబైల్‌లో జనరేట్ అవుతోంది. అందులో కూడా ఇదే అప్లికేషన్ వస్తోంది. అది ఆ మొబైల్ నుంచి ఇతర వ్యక్తులకు పంపించకుండానే ఫార్వర్డ్ అవుతోంది. నష్టం ఏమిటంటే... మొబైల్ ఖరీదైనది, మాల్వేర్‌ను అడ్డుకునే శక్తి కలది అయితే ఫర్వాలేదు. లేదంటే వాట్సాప్ హ్యాంగ్ అయిపోతుంది. పనిచేయదు. మరికొందరికి ఫోన్‌లో బ్యాటరీ చాలా త్వరగా డ్రైయిన్ అయిపోతుంది. ఫుల్ చార్జింగ్ చేసినా అరగంటలోనే 20 శాతానికి వచ్చేస్తుంది. వెంటనే సర్వీసింగ్ సెంటర్‌కు వెళ్లి మాల్వేర్‌ను తొలగించి, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయించుకోవలసి వస్తుంది. ఈ క్రమంలో ఫోన్‌లో డేటా పోతుంది. సరైన పాస్‌వర్డ్‌లు లేకపోతే అకౌంట్లో డబ్బులు కూడా మాయమైపోయే ప్రమాదం ఉంది. కాబట్టి మొబైల్‌లో 'ఆర్‌టీఓ ఈ-చలానా' పేరుతో వచ్చే అప్లికేషన్ ఓపెన్ చేయకండి. దీనిపై సైబర్ పోలీసులు కూడా దృష్టి పెట్టి ప్రచారం చేయాల్సి ఉంది.

# ప్రకృతి విలయ తాండవం
# అంతటా జలమయం



### నారాయణాపురం చిన్నదేవాళా పురం గ్రామాలు
### మంగలేటి కాలువ ఆక్రమానే కారణం
### కుందూ కు 22,500 క్యూసెక్కుల నీరు

**బండిఆత్మకూరు పల్లెవెలుగు అక్టోబర్ 29:** ప్రక ృతి సామాన్యుల జీవనం పై విలయతాండవం చేసింది. దీనితో అన్నిరకాల సామాజిక వర్గాలకు అల్లాడిపోతున్నారు. గత రెండు రోజులుగా మంతా తుఫానుకారణంగా కురుస్తున్న వర్షాల తాకిడికి బండిఆత్మకూరు మండలం లోని చాలా గ్రామాలు జలమయమై పోయాయి. నారాయణాపురం, చిన్నదేవాలాపురం గ్రామాలు పూర్తిగా జాలాదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నారాపురెడ్డి కుంట చెరువు నిండి అలుగు ద్వారా నీరు ప్రవహించడంతో పాటు, చిన్నదేవాలాపురం గ్రామానికి సమీపంలో ఉన్న మంగలేటి కాలువ ద్వారా నీరు పొంగి ప్రవహించడంతో నారాయపురం, చిన్నదేవాలాపురం గ్రామాలు చెరువులను తలపింప చేసేవిధంగా తయారు అయ్యాయి. మంగలేటి కాలువను కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకొని సాగు చేస్తూ ఉండటంతో కాలువ కుచించుకొని పోవడం వల్ల నీరు రెండు గ్రామాలలోకి ప్రవహించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. చిన్నదేవాలాపురం సర్పంచ్ మధు బాధితులకు పునరావాసం కల్పించి భోజనసదుపాయాలను కల్పిస్తున్నారు. నారాయపురంలో తెలుగుగంగ కాలువ డిస్ట్రిబ్యూటరీ ఉపాధ్యక్షుడు కంచర్ల మనోహర్ చౌదరి పరిస్థితిని సమీక్షించి ప్రజలకు భోజనాసౌకయాలను కల్పించారు. ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి రెండు గ్రామాలను సందర్శించి ప్రజలకు పునరావాసం కల్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాలలో నడవడానికి కూడా వీలు లేని పరిస్థితులు నెలకొనిఉండడంతో ఆర్డీఓ నాగజ్యోతి ట్రాక్టరు ఎక్కి ప్రజలను అప్రమత్తం చేసారు. నంద్యాల జిల్లా డి ఎమ్ అండ్ హెచ్ ఓ వెంకటరమణ ఈ గ్రామాలకు చేరుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. డి ఎమ్ అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు రెండు గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా వైద్యధికారులు దినేష్ కుమార్, హేమంతా సమీరా తో పాటు వైద్యసిబ్బంది ప్రజలకు మందులను పంపిణీ చేస్తున్నారు. మండల తహసీల్దారు పద్మావతమ్మ బుధవారం తెల్లవారుజామనాటినుండే రెవిన్యూ సిబ్బందిని అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టమని సూచిస్తున్నారు. తుఫాను ప్రభావం కారణంగా భోజనం గ్రామం వద్ద ఉన్న వంతెన తో పాటు పార్నపల్లె, కాకనూరు గ్రామాల మధ్యన ఉన్న వంతెన పై నీళ్లు పొంగి ప్రవహిస్తున్నాయి.గాలిచెన్నయ్యపాలెం గ్రామానికి ఇరువైపుల ఉన్న మద్దిలేరువాగు ఎల్ వాగు ఉధ్రుతంగా ప్రవహిస్తూవుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్ ఐ జగన్మోహన్ పోలీస్ సిబ్బంది తెల్లవారుజామునుండే గ్రామాలకు చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రజలను జాగ్రత్తగా గ్రామాలకు చేరుకునే విధంగా ట్రాక్టర్ల ద్వారా పంపించే ప్రయత్నలను చేస్తున్నారు. మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముమ్మడి నాగక ృషా?రెడ్డి తోపాటు క్లస్టర్లు మల్లేశ్వరెడ్డి, జీసీ పాలెం లింగారెడ్డి, పార్టీ కార్యకర్తలు నీటిమునకకు గురిఅయిన బాధితులకు సహాయక చర్యలను చేపట్టడంలో మునిగితేలు తున్నారు. కర్నూల్ కడప కాలువ క్రింద సాగు చేసిన వరి పంటలు చాలా మటుకు నీటి మునకకు గురి అయ్యాయి. పైర్లు కోసే దశలో ఇలా తుఫాను తాకిడికి గురికావడంతో రైతాంగం తల్లడిల్లిపోతువుంది.వరి పంటతో పాటు మొక్కజొన్న, సొయాబీన్ పంటలు కూడా పూర్తిగా దెబ్బ తిన్నాయి.

**కుందూకు 22,500 క్యూసెక్కుల నీరు విడుదల** సంతజుటూరు పిక్ అప్ ఆనకట్ట నుండి కుందూనదికి 22వేల 500క్యూసెక్కుల కేసి కెనాల్ ఏ ఈ మునాఫ్ నీటిని విడుదల చేశారు. నీటి తాకిడికి కాలువ కట్టలు తెగి పోకుండా ముందుజాగ్రత్త చర్యగా కె సి కెనాలు ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు నీటిని పూర్తిగా కుందూ నదికి విడుదల చేశారు.






## శ్రీశైల క్షేత్రంపై మొంథా తుఫాను ప్రభావం

### పాతాళగంగ మెట్ల మార్గంలో విరిగిపడిన
### కొండ చర్యలు మూడు షాపులు ధ్వంసం
### రాత్రి వేళ కావడం భక్తులు ఎవరు లేకపోవడం తప్పిన ప్రమాదం



**పల్లె వెలుగు శ్రీశైలం** నంద్యాల జిల్లా శ్రీశైలం మహా క్షేత్రంలో మొంథా తుఫాను ప్రభావం తీవ్రస్థాయిలో కనబడుతుంది శ్రీశైలం మండలంలో గడిచిన 24 గంటల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూ ఉండడంతో జనజీవనం స్తంభించింది క్షేత్రానికి వచ్చిన భక్తులు వసతి గదులకే పరిమితమయ్యారు మరోవైపు శ్రీశైలం పాతాళగంగ మెట్ల మార్గంపై కొండ చర్యలు విరిగిపడడంతో మూడు షాపులు ధ్వంసం అయ్యాయి భారీగా కొండ చర్యలు విరిగిపడుతున్నడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు అంతేకాకుండా వరద నీరు దిగువకు నది వలె ప్రవహిస్తూ ఉండడంతో ఇళ్ల ముందు ఉన్న మట్టి రోడ్డు కాస్త కోతకు గురైంది ఇలాగే కొనసాగితే పాతలగంగా మెట్ల మార్గంలో తీవ్రస్థాయిలో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు స్థానికులు...

## శ్రీ బొల్లినేని వెంకట రామారావు గారి పర్యటన షెడ్యూల్

**నెల్లూరు జిల్లా ఉదయగిరి. అక్టోబర్ 29 పల్లెవెలుగు జిల్లా బ్యూరో** నెల్లూరు జిల్లా లోని కలిగిరి/ఉదయగిరి : మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు గారు రేపు (30-08-2025, గురువారం) ఉదయగిరి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ సందరరేగా పలు కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను, నాయకులను పరామర్శించనున్నారు.

**పర్యటన వివరాలు** ఉదయం 10.00 వెలగపాడు పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన కేతినేని సాంబశివరావు కుమార్తె గంధపు నలుగు కార్యక్రమం లో పాల్గొంటారు. ఉదయం 11.00 గంటలకు %--% కలిగిరి మండలంలోని తూర్పు దూబగుంట లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. మధ్యాహ్నం 12.00 గంటలకు వింజమూరు మండలంలోని గోళ్లవారిపల్లి కి చెందిన కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో మ ృతి చెందిన గోళ్ల రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. మధ్యాహ్నం 1.00 గంటలకు పామూరులోని పువ్వాడి కన్వెన్షన్ హాల్ నందు పావులూరి రామ్మోహన్ రావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొంటారు. బొల్లినేని వెంకట రామారావు వారి కార్యాలయం

## భారీ వర్షాలకు కూలిన మట్టి మిద్దెలను పరిశీలించిన:రెవెన్యూ అధికారులు






**పాణ్యం,అక్టోబర్ 29, పల్లె వెలుగు:** మొంథా తుఫాన్ నేపథ్యంలో కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రంలోని రెండవ వార్డ్ లో జుట్టు దస్తగిరమ్మ కి చెందిన మట్టి మిద్దె, నూలు మిల్లు కాలనీకి చెందిన మాదాసు పార్వతమ్మ కు చెందిన మట్టి మిద్దెల పైకప్పు భాగం కూలిపోయాయి.ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.ఇంట్లోని సామగ్రి కొంత మేర దెబ్బతిన్నాయి.బాధితుల కుటుంబంలాతో డిప్యూటీ తహసిల్దార్ శివశంకర్ రెడ్డి,వీఆర్వో శంకర్,ఇతర విఆర్వో లు,వీఆర్ఏ లు మాట్లాడి వివరాలు సేకరించారు.

## రైతులను నిండా ముంచిన మొంథా తుఫాన్..!





**పాణ్యం, అక్టోబర్ 29, పల్లె వెలుగు:** తుఫాన్ తాకిడికి రైతుల కలలన్నీ నీటిలో కలిసిపోయాయి.మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో అనేక చోట్ల వర్షం భీభత్సవం స ృష్టించింది.ఈదురుగాలులు,కుండపోత వర్షాలు వరి,పొగాకు ఇతర పంట పొలాలను ముంచెత్తాయి. కొన్నిచోట్ల వరి పంట, నేలమట్టమైంది.కంకుల దశకు వచ్చిన వరి పంట నీటిలో తేలుతూ ఉండగా,నీట మునిగి ఉన్న పొగాకు పంటలను చూసిన రైతుల కళ్లలో కన్నీటి ధారలు పారుతున్నాయి.ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్ల ముందే పోతుంటే గుండె పగలక మానదు అంటున్నారు రైతులు.ఎకరానికి సుమారుగా రూ.20 వేల పైన ఖర్చు పెట్టామని, తుఫాను కారణంగా పూర్తిగా నష్టపోతామని వాపోయారు.పంట నేలకొరవడం నీట మునగడంతో ఆరుగాలం కష్టించిన కష్టానికి పెట్టుబడి సైతం ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ అధికారులు,ప్రభుత్వం, తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా



**బండిఆత్మకూరు పల్లెవెలుగు అక్టోబర్ 29:** బండిఆత్మకూరు మండల పరిధి లో ఉన్న నారాయణాపురం, చిన్నదేవాలాపురం గ్రామాలలో బుధవారం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తుంన్నారు. గ్రామీణ నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మి నరసింహ ఆధ్వర్యంలో ఈ చర్యలు కోన సాగుతున్నాయి. తుఫాను ప్రభావం కారణంగా నారాయణాపురం, తో పాటు చిన్నదేవాలాపురం గ్రామం కూడా జలమయంగా మారి పోయాయి. ప్రజలు కలు సితమైన నీరు తాగి రోగాల బారిన పడకుండా ముందుజాగ్రత్త చర్యగా గ్రామీణ నీటి పారుదల శాఖధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రెండు గ్రామాలతో పాటు నారాపురెడ్డి చెంచు గూడెం లోని గిరిజనులకు కూడా మంచి నీటిని సరఫరా చేస్తున్నారు. మంచి నీరు అందుబాటులోకి లేక పోవడంతో ఇతర గ్రామాల నుండి ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన
## మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నంద్యాల పట్టణంలోని లోతట్టు ప్రాంతాల పరిస్థితిని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. కుందు నది పరివాహక ప్రాంతం (నందమూరి నగర్ వైపు రోడ్), వైయస్సార్ నగర్, పెద్దకొట్టాల, శ్యాం నగర్ చామకాలువ, శ్రమదానం బ్రిడ్జి, ఎస్బిఐ కాలనీ (రామక ృష? పిజి కాలేజ్ సమీపం) వంటి ప్రాంతాల్లో పర్యటించి వరద నీటి ప్రవాహం, కాలువల సామర్థ్యం, మరియు నివారణ చర్యలను సమీక్షించారు. ఈ సందరరేగా స్థానిక ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి, కలెక్టర్ ల ద ృష్టికి తీసుకువచ్చారు. అధికారులు వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు . ఈ సందరరేగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ ప్రక ృతి వైపరీత్యాల సమయంలో ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమన్నారు. ప్రస్తుతం కుందు నది పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజలకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో అనవసరంగా సంచరించరాదని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

**జిల్లాలో తుఫాను పరిస్థితిపై కలెక్టర్ వివరణ** జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావంతో మంగళవారం సాయంత్రం నుండి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయన్నారు.
జిల్లాలో సగటు వర్షపాతం 10 సెంటీమీటర్లు కాగా శ్రీశైలం మండలంలో 26 సెంటీమీటర్ల మేర వర్షపాతం నమోదైందన్నారు. జిల్లాలో 10 సెంటీమీటర్లకు మించిన వర్షపాతం నమోదైన మండలాలు మొత్తం 10 ఉన్నాయన్నారు. ముఖ్యంగా నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు నియోజకవర్గాలు ఈ భారీ వర్షాలకు ఎక్కువగా ప్రభావితమయ్యాయని కలెక్టర్ తెలిపారు. వెలుగోడు రిజర్వాయర్‌కు సరైన పరిపుష్టి లేకపోవడంతో దిగువకు సుమారు 10 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం వల్ల కుందు నదిలో ప్రవాహం పెరిగిందన్నారు. అయితే నీటిని నియంత్రణలో ఉంచేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. నంద్యాల అర్బన్ ప్రాంతంలో మొత్తం ఆరు లోతట్టు ప్రాంతాలు ఉన్నాయని, వాటిలో సుమారు 1,400 కుటుంబాలు నివసిస్తున్నాయని పేర్కొన్నారు. ఎవరి ఇళ్లలోకి నీరు చేరిందో వారిని సమీపంలోని పాఠశాలలు, కమ్యూనిటీ సెంటర్ల పునరావాస కేంద్రాలకు తరలించి వారికి భోజనం, వసతి వంటి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, పంచాయతీ రాజ్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారుల సహకారంతో ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే స్పందించేలా ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పంపిస్తున్నామని వివరించారు. అలాగే పంట నష్టం మరియు ఇతర నష్టాల అంచనా వేయడం జరుగుతోందని, గురువారం సాయంత్రం నాటికి పంట పొలాల్లోని నీరు తగ్గిన తర్వాత స్పష్టమైన వివరాలు లభించే అవకాశం ఉందన్నారు. రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మొంథా తుఫాను కారణంగా ప్రతి జిల్లాలో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నారని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎదురయ్యే ఏ సమస్యలనైనా ప్రభుత్వానికి వెంటనే నివేదించడం జరుగుతోందని, ముఖ్యంగా మొక్కజొన్న, వరి, మిరప, ఉల్లి, పూల వంటి పంటలు వేసిన రైతులకు ప్రభుత్వం నుండి తగిన సహాయం అందించబడుతుందని కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాల కారణంగా నల్లమల్ల ప్రాంతంలో కురిసిన వర్షాలు 21 వాగుల్లో ప్రవహించి కుందు నదిలో కలిశాయని తెలిపారు. దాంతో బండి ఆత్మకూరు మండలం నారాయణపురం, ఆత్మకూరు మండలంలోని భవనాసి వాగు పొంగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆత్మకూరు, బండి ఆత్మకూరు మండలాలు, మహానంది మండలం నందిపల్లి, నంద్యాల అర్బన్ ప్రాంతాల్లో మొత్తం ఆరు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వర్ష సూచన ప్రస్తుతం లేకపోవడంతో ఉప్పొంగిన వాగులు, రోడ్లమీద ప్రవహిస్తున్న నీరు తగ్గే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం, ఆత్మకూరు ప్రాంతాల్లో మాత్రమే వర్ష సూచన ఉన్నదని, మిగతా ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వాతావరణ పరిస్థితులను ద ృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలకు ఈ నెల 31వ తేదీ వరకు సెలవులు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్ ఇతర అధికారులు వారి వెంట పాల్గొన్నారు.







# మొంథా తుఫాను నేపథ్యంలో నంద్యాల వరద ప్రభావిత ప్రాంతాల పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్సీ ఇసాక్ బాష.





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** మొంథా తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నంద్యాల పట్టణంలో లోతట్టు ప్రాంతాలలో ఏర్పడిన పరిస్థితులపై ఎమ్మెల్సీ ఇసాక్ బాష , బుధవారం ఉదయం క్షేత్ర స్థాయిలో విస్త ృత తనిఖీ చేపట్టారు. నీరు ఎక్కువగా ప్రవహిస్తున్న ప్రాంతాలైన కుందునది పరివాహక ప్రాంతం నందమూరి నగర్ పోయే రోడ్డు, వైయస్సార్ నగర్ ఏరియా లలో పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. నీటి ప్రవాహం, కాలువల సామర్థ్యం, మరియు నివారణ చర్యలపై వారు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, వైసీపీ నాయకులు తమ ప్రాంతాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల ద ృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ కాలువలకు నీరు అధికంగా వస్తున్న నేపథ్యంలో, నదీ పరివాహక ప్రాంతాలు,

లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశించడం జరిగింది. అనవసరంగా ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను అని తెలిపారు.



## కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి,,,,, సీసీఐ మాత్రమే ప్రత్తి పంట ను విక్రయించండి.



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 29** జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి మేడం ఎర్రకోట రైతు సేవ కేంద్ర పరిధిలోని మొక్కజొన్న పంట పరిశీలించడమైనది మరియు ఇందు వెంట ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి , గోనెగండ్ల వ్యవసాయ అధికారి హేమలత పాల్గొన్నారు పత్తి పంటను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికే మాత్రమే విక్రయించాలని. ప్రైవేట్ ట్రేడర్స్ దగ్గర విక్రయిస్తే చాలా తక్కువ ధర వస్తుందని రైతులకు తెలియజేయడం జరిగింది. రైతులందరూ కూడా తమ తమ రైతు సేవా కేంద్రాలకు వెళ్లి సీఎం ఆప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకుని మరియు టపాస్ కిసాన్ యాప్ లో కూడా రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఎమ్మిగనూరు లో ఉన్నటువంటి నాలుగు జిన్నింగ్ కాటన్ మిల్లులు అనగా

1.మహాలక్ష్మి కాటన్ జిన్నింగ్ మిల్లు, 2.శ్రీ శివ జిన్నింగ్ మిల్లు 3.మురహరి జిన్నింగ్ మిల్లు 4.మాధవ్, జిన్నింగ్ మిల్. పైన తెలిపిన న ఏదైనా ఒకటి సెలెక్ట్ చేసుకుని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి దాదాపుగా రూ .8100/- ప్రత్తి కి మద్దతు ధర ప్రకటించారు, కావున ప్రైవేట్ దళారీల దగ్గరకి వెళ్లి పత్తిని విక్రయించుకోవద్దని తమ తమ రైతు సేవా కేంద్రం దగ్గరికి వెళ్లి రైతులందరూ పత్తి పంట వేసిన రైతులందరూ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే మద్దతు ధర ఇవ్వడం జరుగుతుంది..

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణలో,,,,, పట్టణ 18వ, 29వ వార్డుల ఇంచార్జ్‌లు ముందంజ,,,,




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 29** ఎమ్మిగనూరు పట్టణంలోని 18వ, 29వ వార్డుల పరిధిలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ ఆదేశాల మేరకు వైయస్ఆర్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. వార్డులకు కేటాయించిన సంతకాల సేకరణను పూర్తి చేసిన అనంతరం, 18వ వార్డు ఇంచార్జ్ బోయ సోమేశ్ మరియు 29వ వార్డు ఇంచార్జ్ బోయ పామయ్య సంతకాలు సేకరించిన పుస్తకాలను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కామర్తి నాగేష్ అప్ప కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ , చేనేత జిల్లా అధ్యక్షులు ఎన్.కే. శివ , నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బండ శివనీలకంఠ , పట్టణ మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి ,15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్, 29వ వార్డు సోషల్ మీడియా కన్వీనర్ కురువ నరసింహులు , నాయకులు కురువ మంజునాథ్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# " తుఫాను ప్రభావిత ప్రాంతాలలో కొనసాగిన కాకాణి పర్యటన"



**నెల్లూరు జిల్లా:పల్లెవెలుగు జిల్లా బ్యూరో తేది:29-10-2025** నెల్లూరు జిల్లా లో సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, మొంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉధ ృతంగా ప్రవహిస్తున్న నావూరుపల్లి పెద్దవాగును రైతులు, స్థానిక గ్రామ ప్రజలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా?? కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు.నావూరు యస్.టి.కాలనీలో దశాబ్దాలుగా వర్షాలు వస్తే, నీళ్లు నిలబడి నరకప్రాయంగా బ్రతికే వారమని, జగనన్న ప్రభుత్వంలో మీరు మంత్రిగా, బ్రిడ్జిని నిర్మించి, భారీ వర్షాలలో సైతం గిరిజన కాలనీలో చుక్కనీరు నిలవకుండా చర్యలు చేపట్టినందుకు మాజీ మంత్రి కాకాణి కారును తమ కాలనీ వద్ద ఆపి మరీ ధన్యవాదాలు తెలియజేసిన నావూరు గిరిజన కాలని మహిళలు. తరతరాలుగా నావూరు పెద్దవాగు బ్రిడ్జి కోసం ఎన్నో వినతులు సమర్పించామని, ఎన్నో పోరాటాలు చేశామని, చివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగనన్న ముఖ్యమంత్రిగా, మీరు మంత్రిగా పెద్దవాగు బ్రిడ్జి నిర్మాణం మంజూరు చేయించి, ప్రారంభించినందుకు హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేసిన నావూరు, చెన్నారెడ్డిపల్లి, నావూరుపల్లి, భోగసముద్రం ప్రజలు. కాకాణి స్క్రోలింగ్ పాయింట్స్:- భారీ వర్షాల కారణంగా ప్రజలు ఎక్కడా ఇబ్బంది పడకుండా పర్యవేక్షించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నాం.వర్షాల వస్తే, నావూరు పెద్దవాగు ప్రవహించడంతో, రాకపోకలు ఆగిపోయి దశాబ్దాలుగా నావూరు ప్రజలు క్షోభ అనుభవించారు.- నావూరు పెద్ద వాగు ప్రవహిస్తే రాకపోకలు నిలిచిపోయి, చేజర్ల మండలం చుట్టూ తిరిగి ప్రయాణించే దుస్థితి.-వ ృద్ధులు, వ్యాధిగ్రస్తులు గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు ఇబ్బందులు పాలయ్యేవారు.- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నేను మంత్రిగా నావూరు ప్రజల సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ద ృష్టికి తీసుకొని వెళ్లాను.- నావూరు ప్రజల సమస్యను తీర్చడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా 14 కోట్ల 45 లక్షల రూపాయల నిధులు ప్రతిపాదించి, మంజూరు చేసి, పనులు మొదలు పెట్టడం జరిగింది.- శరవేగంగా జరుగుతున్న రోడ్డు, నావూరు బ్రిడ్జి పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆగిపోయాయి. అధికారంలోకి వచ్చి ఒకటిన్నర ఏడాది గడుస్తున్నా పట్టించుకోకుండా, తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంపై విమర్శలు చేయడం దారుణం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిధులు మంజూరై, ప్రారంభమైన బ్రిడ్జి నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసి ఉంటే, నావూరు ప్రజలకు ప్రస్తుతం సమస్య ఉండేది కాదు.ప్రజలకు అవసరమైన పనులు చేస్తే, ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతాయి-జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో మేము చేసిన అభివ ృద్ధి కార్యక్రమాల వల్ల ప్రయోజనం పొందిన గ్రామాల ప్రజలు ఎదురొచ్చి, మరీ మాకు ధన్యవాదాలు చెబుతుండటం సంత ృప్తిని కలిగిస్తుంది.చంద్రబాబుకు పనితనం తక్కువ, చేయని వాటిని తానే చేసినట్లు ప్రచారం చేసుకోవడం ఎక్కువ- జగన్మోహన్ రెడ్డి గారికి పనితనం ఎక్కువ, చేసిన పనులను ప్రచారం చేసుకోవడం తక్కువ.అవినీతి జరిగిందంటూ కూటమి ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణాన్ని ఆపివేసి, పేద ప్రజలను అధోగతిపాలు చేయడం సరైన పద్ధతి కాదు.- కూటమినేతలకు ప్రజా ప్రయోజనాల కంటే స్వార్ధ ప్రయోజనాలే ముఖ్యం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో మొదలైన పనులను పూర్తి చేయాలి.ప్రభుత్వం వర్షాల కారణంగా జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు రేషన్ అందించాలని కోరుతున్నాం.-వర్షాల కారణంగా ఇళ్లలో నీళ్లు చేరి, నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం ప్రకటించాలి.- గెలిస్తే తప్ప ప్రజల గురించి ఆలోచించని నాయకుల్లా కాకుండా, అన్నివేళలా ప్రజలతో ఉంటూ, ప్రజల కష్టాలలో సహాయం అందిస్తూ ప్రజలతో మమేకమై ఉంటాం.- అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల సమస్యలతో పాటు, నావూరు గ్రామానికి చెందిన చిన్న వాగు సమస్యను కూడా ప్రభుత్వం ద ృష్టికి తీసుకొని వెళ్తాం.జగన్మోహన్ రెడ్డి గారి పిలుపుమేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా పనిచేశాయి-అధికార ప్రభుత్వానికి, ప్రత్యామ్నాయ ప్రభుత్వంలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా అన్ని సహాయక చర్యలు చేపట్టారు.-

జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు తుఫాను నేపథ్యంలో ప్రజలకు అండగా నిలిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త

## జిల్లా మలేరియా అధికారి



**బండిఆత్మకూరు పల్లెవెలుగు అక్టోబర్ 29:** సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖరరావు హెచ్చరించారు. బుధవారం బండిఆత్మకూరులో వరద ప్రాంతాన్ని జిల్లా మలేరియా అధికారి పరిశీలించారు. ఈ మెడికల్ క్యాంపును ఆయన సందర్శించి పరిశీలించారు. వర్షాల కారణంగా తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఈ విశయాన్ని గుర్తించి ప్రజలు నీటిని కాచి తాగాలని సూచించారు. గ్రామంలో ఎం ఎల్ హెచ్ పి, ఆశాల ద్వారా తాగు నీటిని, హెచ్ టు ఎస్, స్ట్రిప్ ల నీటి శాంపిల్స్ ను సేకరించటం జరిగిందని హెల్త్ అసిస్టెంట్ చక్రవర్తి మలేరియా అధికారికి వివరించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ప్రజలు రక్త పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు

## మూడు నెలల చిన్నారి గుండె సంబంధిత వైద్యం కోసం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా .





**పల్లె వెలుగు బండి ఆత్మకూరు.** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం ఏ కోడూరు గ్రామానికి చెందిన గజ్జెల మల్లేశ్వరి కుమారుడు 3 నెలల చిన్నారి ( భూమా యశ్వంత్ రెడ్డి ) కొద్ది రోజుల నుండి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ తిరుపతిలోని శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ సెంటర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. తప్పనిసరిగా సర్జరీ (ఆపరేషన్) చేయాలని వైద్యులు చెప్పడంతో ఆర్థిక ఇబ్బందితో బాధపడుతున్న చిన్నారి తల్లి నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరికి ఫోన్ కాల్ చేసి విషయం చెప్పిన వెంటనే స్పందించిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఎల్ ఓ సి కోసం ఎంపీ లెటర్ ఇచ్చి విజయవాడలో సంబంధిత అధికారులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడి అవసరమైన రెండు లక్షల రూపాయలను (2,00,000) గుండె ఆపరేషన్ కోసం మంజూరు చేయించడం జరిగింది. తమ బాధను అర్థం చేసుకొని ఆపరేషన్ కోసం ఎల్ ఓ సి మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి గజ్జెల మల్లేశ్వరి కుటుంబ సభ్యులు క ృతజ్ఞతలు తెలిపారు.

## తోటి విమాన ప్రయాణికురాలుకు వైద్య సేవలు అందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** ఢిల్లీ నుంచి హైదరాబాద్ వెళుతున్న ఇండిగో విమానం నంబర్ 6ఈ 2027 లో మంగళవారం రాత్రి ప్రయాణిస్తున్న ప్రయాణీకురాలు సయ్యద్ ఖదీజాకు గాలిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పి రావడంతో అదే విమానంలో ప్రయాణిస్తున్న స్వయన డాక్టర్ అయిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వెంటనే స్పందించి శ్వాస తీసుకోవడం ఇబ్బంది, ఛాతి నొప్పితో బాధపడుతున్న తోటి విమాన ప్రయాణికురాలు సయ్యద్ ఖదీజాకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రాథమిక వైద్య సేవలు అందించి ధైర్యం చెప్పారు. దీంతో తోటి విమాన ప్రయాణికులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని అభినందించారు.

# లింగ వివక్ష చట్టరీత్యా నేరం.

## బేటీ బచావో - బేటీ పడావో లక్ష్య సాధనకు కృషి. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి .




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** లింగ వివక్ష చట్ట రీత్యా నేరమణి, దేశ వ్యాప్తంగా బేటీ బచావో - బేటీ పడావో లక్ష్య సాధన కోసం క ృషి జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.న్యూ ఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీనడ్డా అధ్యక్షతన 31వ కేంద్ర పర్యవేక్షణ మండలి సమావేశం జరిగిందని కేంద్ర పర్యవేక్షణ మండలి సభ్యురాలు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

**ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ** 1994 అమలు, ప్రగతిని సమీక్షించి, లింగ సమానత్వం, మహిళా రక్షణ, గర్భనిర్ధారణకు ముందు, తర్వాత లింగ వివక్ష నిర్మూలన వంటి అంశాలపై చర్చించామన్నారు. దేశవ్యాప్తంగా "బేటీ బచావో - బేటీ పడావో" లక్ష్యాన్ని సాధించడంలో భాగంగా ఈ సమావేశం ముఖ్యమైన అడుగుగా నిలిచిందన్నారు.

# మెడికల్ క్యాంపులను నిర్వహించండి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖా ధికారి



**బండిఆత్మకూరు పల్లెవెలుగు అక్టోబర్ 29:** వర్షాలు తగ్గ ముఖం పట్టిన తర్వాత గ్రామాలలో మెడికల్ క్యాంపులను నిర్వహించాలని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటరమణ వైద్యాధి కారులను ఆదేశించారు. బుధవారం బండిఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి ఎమ్ అండ్ హెచ్ ఓ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మందులకు సంబందించిన స్టోర్ రూంను, ల్యాబ్ ను పరిశీలించారు.కొత్తగా వచ్చిన బ్లడ్ ప్రెషర్ యంత్రన్ని కూడా పరిశీలించారు. డెలివరీ తో పాటు ఓ పి రిజిస్టర్ లను కూడా ఆయన పరిశీలించారు. సి డి, ఎన్ సి డి, ఈ హెచ్ ఆర్ లను గురించి వైద్యధికారి భావనా రెడ్డిని అడిగి తెలుసు కున్నారు. మలేరియా, డెంగ్యూ, డయేరియా, సీజనల్ వ్యాదుల గురించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఫీల్డ్ స్టాఫ్ అప్రమత్తముగా ఉండి ప్రజలకు వైద్య సేవలను అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారులు భావనారెడ్డి, సవితతో పాటు ఫార్మసిస్ట్ సుబ్బారావు, ల్యాబ్ టెక్నిసియన్ మధునాయక్, హెల్త్ సూపర్ వైజర్ రవికుమార్, వెంకటశివయ్య తదితరులు పాల్గొన్నారు.

# “అధిక వర్షాల సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు”





**- వివిధ పంటలను పరిశీలించిన వ్యవసాయా శాస్త్ర వేత్తలు...**

**- పత్తి, మిరప, వరి, వేరుశనగ, కంది, ఉల్లి మరియు ఇతర పంటల సంరక్షణకు సూచనలు వెల్లడి...**

పెద్దకడుబూరు పల్లె వెలుగు న్యూస్ అక్టోబర్ 29 :- ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసిన పత్తి, మిరప, వరి, వేరుశనగ, కంది, ఉల్లి మరియు వివిధ రకాల పంటలను అధిక వర్షాలవల్ల దెబ్బతిన్న పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి బుధవారం పెద్దకడుబూరు మండల పరిధిలోని రాగిమాన్ దొడ్డి గ్రామంలో కర్నూలు జిల్లా ధాట్ సెంటర్ నుంచి ప్రధాన వ్యవసాయా శాస్రవేత్త లైన డాక్టర్ వైయస్ సతీష్, డాక్టర్ సుజాత మరియు అదోని ఎడిఎ బాల వరదరాజు లు పంటలను పరిశీలించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పంటల సంరక్షణ కొరకు మండలంలోని ప్రతి రైతు కూడా ఈ క్రింద తెలిపిన సూచనలు తప్పకుండ పాటించాలని రైతులను కోరారు...

**పత్తి పంట...** పత్తి పంట నీటి ముంపుకు గురైనప్పుడు ఆకులు ఎర్రబడటం, మొక్కలు వాడిపోవడం, కాయలు కుళ్లిపోవడం జరుగుతుందని, నీటి ముంపు పరిస్థితి ఉన్నప్పుడు, మురుగు నీటిని తొలగించడంతో పాటు, ఎండగా ఉన్న సమయంలో పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు ప్రతి లీటర్ నీటికి లేదా నానో యూరియా 2%--%4 మి.లీ. ప్రతి లీటర్ నీటికి కలిపి, వారం వ్యవధిలో మారుగా పిచికారీ చేయాలన్నారు. అధిక వర్షాల కారణంగా బ్యాక్టీరియా వల్ల కాయ కుళ్లు తగులుతూ, కాయ నల్లగా మారి కుళ్లిపోతుంది. కాయ కుళ్లు నివారణకు, కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు ం స్ట్రెప్టోసైక్లిన్ 0.2 గ్రాములు లేదా ప్లాంటోమైసిన్ 3 గ్రాములు ప్రతి లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. అదేవిధంగా, ట్రైకోడెర్మా విరిడే మరియు సూడోమోనాస్ తలో 10 గ్రాములు ప్రతి లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**కంది పంట...** కంది పొలాలలో అధికంగా ఉన్న నీటిని తొలగించాలని, నివారణ చర్యగా 19-19-19 ప్రతి లీటర్ నీటికి 10 గ్రాములు మరియు 13-0-45 ప్రతి లీటర్ నీటికి 10 గ్రాములు కలిపి, వారం వ్యవధిలో మారుమారుగా పిచికారీ చేయాలన్నారు.

**మొక్కజొన్న పంట...** పొలంలో ముంపు నీటిని బయటకు పంపించాలి. నివారణ చర్యగా 50 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ ఎరువులను పైపట్టుగా పంటలో వేసుకోవాలి. అలాగే, కాండం తొలుచు పురుగు మరియు ఆకు ఎండిపోవడం (ఫంగల్ వ్యాధులు) వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. నివారణకు ప్రోఫెనోఫాస్ 4 మి.లీ. ప్రతి లీటర్ నీటికి మరియు ప్రోపికోనాజోల్ 200 మి.లీ. లేదా 300 గ్రాముల కారుగామైసిన్ ఎకరాకు పిచికారీ చేయాలి.

**వేరుసెనగ పంట...** వేరుసెనగలో అధిక వర్షాల కారణంగా వేరు మరియు మొదలు కుళ్లు వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. నేల భాగంలోని మొదలు కుళ్లిపోవడం వల్ల మొక్క చనిపోవడం జరుగుతుంది. నివారణ చర్యగా కార్బెండాజిమ్ ం మాంకోజెబ్ 2.5 గ్రాములు ప్రతి లీటర్ నీటికి కలిపి, మొక్క మొదలు మరియు వేరువ్యవస్థ తడిచేలా పిచికారీ చేయాలి.

**ఉల్లిపాయ పంట...** పంటలో అధిక నీరు నిల్వ కాకుండా చూసుకోవాలి, ఎందుకంటే ఉల్లిగడ్డ కుళ్లు వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కుళ్లు నివారణకు కార్బెండాజిమ్ ం మాంకోజెబ్ 1 కిలో లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 500 గ్రాములు ఎకరాకు ఇసుకతో కలిపి భూమిలో చల్లుకోవాలి.

**మిరప పంట...** పొలంలో ఉన్న ముంపు నీటిని బయటకు పంపించాలి. నీరు ఉన్న పొలంలో 19-19-19 ప్రతి లీటర్ నీటికి 10 గ్రాములు మరియు పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. అలాగే, నారు కుళ్లు, మొదలు కుళ్లు వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కార్బెండాజిమ్ ం మాంకోజెబ్ 1 కిలో లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 500 గ్రాములు ఎకరాకు ఇసుకతో కలిపి భూమిలో చల్లుకోవాలి... ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్వేత, రాఘవేంద్ర, మరియు రైతులు పాల్గొన్నారు...

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం సర్కారు కసరత్తు






తెలంగాణ ప్రభుత్వ విద్యా రంగం ఇంకో కీలక దశలోకి ప్రవేశిస్తోంది. ఇప్పటివరకు తరచూ వినిపించిన విమర్శ ఏమంటే %--% ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందించడంలో వెనుకబడ్డాయి, ప్రైవేట్ స్కూళ్లే భవిష్యత్తు అన్న అపోహ. ఈ అభిప్రాయాన్ని మార్చడమే కాదు, ప్రభుత్వ బడి బోధనను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలని సర్కారు ఇటీవల తీసుకున్న నిర?యం అప్రతిహతం. “గ్లోబల్ లెర్నింగ్ టూర్” పేరిట ఉత్తమ ఉపాధ్యాయులను సింగపూర్, ఫిన్లాండ్, జపాన్, వియత్నాం దేశాలకు పంపే నిర?యం, కేవలం కార్యక్రమం కాదు ఎ భవిష్యత్ తరాలకు పడ్డ బలమైన బంగారు బాట.మనం ఎప్పుడూ ఉదాహరణగా చూపే ఫిన్లాండ్ బోధన విధానం, జపాన్ విద్యా వ్యవస్థలోని క్రమశిక్షణ, సింగపూర్‌లోని టెక్నాలజీ మరింత అనుసంధానమైన విద్యా విధానయ ఇవన్నీ మనకు ఆదర్శాలు. ఈ వ్యవస్థలను పుస్తకాల ద్వారా తెలుసుకోవడం ఒకటి, ప్రత్యక్షంగా చూసి ఆలోచనా ధోరణి మార్చుకోవడం మరోటి. అందుకే ఈ పర్యటన ఉపాధ్యాయులకు కేవలం ఒక విదేశీ శిక్షణ కాదుబీ కొత్త విద్యా తత్వాన్ని హృదయపూర్వకంగా గ్రహించే అంతర్ముఖ యాత్ర.ఈ కార్యక్రమం కోసం ఎంపిక ప్రక్రియను కూడా ప్రభుత్వం పారదర్శకతతో మలచింది. విద్యార్థుల్లో అభ్యాసన పట్ల ఆసక్తి పెంచిన వారు ఎవరు?బోధన పద్ధతుల్లో కొత్త ప్రయోగాలు చేసినవారు ఎవరు?బడి బాట పట్టించేందుకు కృషి చేసినవారు ఎవరు?వారి గత మూడు సంవత్సరాల బోధనా నిలకడ, ఫలితాలు, ఆచరణ ఎ ఇవన్నీ ప్రధాన ప్రమాణాలు.అందునా, కలెక్టర్ నేతృత్వంలో ఉన్న కమిటీల ఎంపిక మరింత నిష్పక్షపాతంగా ఉండేలా రూపుదిద్దుకుంది. అంటే, పనితో నిరూపించుకున్నవారికే ఈ అవకాశం ఎ ఇది సంతోషకరమైన అంశం. ఇప్పటి వరకు మన తరగతి గదుల్లో బోధన ఎక్కువగా పాఠ్యపుస్తక కేంద్రితమై ఉంది. పిల్లలు ఆలోచించడానికి, సందేహాలు అడగడానికి, ప్రయోగాలు చేయడానికి విస్తృత అవకాశాలు లేకపోయాయి. ఈ విదేశీ పర్యటనల్లో ఉపాధ్యాయులు చూసేది:పాఠాన్ని జీవన నైపుణ్యాలతో ఎలా అనుసంధానిస్తారు,విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి బోధన ఎలా దోహదం చేస్తుంది, ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించే పద్ధతులు, పాఠశాల వాతావరణాన్ని స్వేచ్ఛా? ఉత్సాహ భరితంగా ఎలా తీర్చిదిద్దాలి, తరగతి గదిలో టెక్నాలజీని ఎలా సరైన రీతిలో వినియోగించాలి ?ఇవి కేవలం పద్ధతులు మాత్రమే కాదు ఎ విద్యాప్రవాహాన్ని విద్యార్థి వైపు మళ్లించే మార్పులు.ఈ మార్పులు పాఠశాలల్లో అమలు జరిగితేవిద్యార్థి ప్రశ్నలు అడగడం నేర్చుకుంటాడు, పరిశీలన, విశ్లేషణ, సమస్య పరిష్కారం వంటి నైపుణ్యాలు పెరుగుతాయి, పరీక్షల కోసమే చదవడం కాదు, జీవితాన్ని అర్థం చేసుకునే విద్యగా మారుతుంది. అదే సమయంలో, ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పునరుద్ధరించబడుతుంది. నాణ్యమైన విద్య అంటే పెద్ద ఫీజులు కాదు, నాణ్యమైన బోధనే. ఈ సందేశాన్ని ఈ నిర?యం బలంగా తెలియజేస్తుంది.(డా:సి.హెచ్.ప్రతాప్) అయితే, ఇక్కడే ఆగకూడదు. విదేశీ పర్యటన తర్వాత ఉపాధ్యాయులు నేర్చుకున్న పద్ధతులు పాఠశాలల్లో సమగ్రంగా అమలవుతాయా?

అనుభవాన్ని ఇతర ఉపాధ్యాయులతో పంచుకునే వేదికలు ఏర్పడుతాయా? నూతన శిక్షణ స్థానిక పరిస్థితులకు ఎలా అనుసంధానం అవుతుంది? ఇవి ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షించాలి. అప్పుడు మాత్రమే ఈ ప్రయత్నం ఒక కార్యక్రమంగా కాకుండా, దీరెకాలిక విద్యా సంస్కరణగా నిలుస్తుంది. హేట్సాఫ్ టు తెలంగాణా సర్కార్.

# ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు ప్రజలకు అండగా ఉంటుంది

**టిడిపి యువ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి**



దొర్నిపాడుఅక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్ పల్లె వెలుగు న్యూస్ మొంత తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రజలకు ఎన్ డి ఏ ప్రభుత్వం అండగాఉండి ఆదుకుంటుందని టిడిపి యువ నాయకుడు భూమ జగత్ విఖ్యాత్ రెడ్డిఅన్నారు, బుధవారందొర్నిపాడు మండలంలోని గోవిం దిన్నే గ్రామ పంట పొలాలను పరిశీలించి పడిపోయిన మట్టి మిద్దెలను పంట నష్ట అంచనాలను వేసి రైతులకు ప్రజలకు, న్యాయం జరిగేలా చూడాలని అధికారులు కోరారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయన తనయుడు నారా లోకేష్ బాబులు ప్రజలు రైతుల కొరకు రాత్రి 12 గంటల వరకు శ్రమిస్తున్నారు అన్నారు, 75 సంవత్సరాల వయసులో కూడా 12 గంటల వరకు నిద్రాహారాలు లేకుండా పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి అధికారులతో అడిగి తెలుసుకుంటున్నారన్నారు, తడిసిన ధాన్యాలను కేంద్ర ప్రభుత్వం ఏ ధర నైతే ప్రకటించిందో అదే ధరకే మర్పేడు ద్వారా కొనుగోలు చేస్తారన్నారు, తుఫాన్ ప్రభావంతో ఆర్లగడ్డ నియోజకవర్గం లో జరిగిన పంట నష్టంగురించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు,

దొర్నిపాడుమండలంలో అధికారులు తెలిపిన నివేదికల ప్రకారం సుమారు 26 మట్టి మిద్దెలు పడిపోయినట్లు నా దృష్టికి వచ్చిందన్నారు, అదేవిధంగా పంట నష్టంతోపాటు క్రాఫ్ ఇన్సూరెన్స్ ను అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రైతులు బ్యాంకులో తీసుకున్న రుణాలపై వడ్డీమాఫి అయ్యేవిధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్ర ఎంపీడీవో సావిత్రి, విఆర్వోలు పంచాయతీ, కార్యదర్శులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

## వాతావరణ మార్పులు: డెంగ్యూ, మలేరియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా వైద్యాధికారి హెచ్చరిక**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వాతావరణంలో అనూహ్య మార్పుల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ గారు హెచ్చరించారు. ఉదయం ఎండ ఉన్నా, వెంటనే మొబ్బులు కమ్ముకుని చిరుజల్లులు కురుస్తున్నందున డెంగ్యూ, మలేరియా వంటి కీటక సంబంధిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

**నివారణ చర్యలు:** నీటి నిల్వ: ఇళ్లు, పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. పగిలిన కుండీలు, కొబ్బరి బొండాలు, కూలర్లు, రోళ్లలో నీటిని తొలగించాలి. మురికి నీరు కాలువల్లో నిలిచిపోకుండా జాగ్రత్త పడాలి. దోమల నివారణ: దోమ తెరలు, కిటికీలకు మెష్‌లు వాడాలి. పిల్లలకు కాళ్లు, చేతులు పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరింపజేయాలి. దోమలు ఇంట్లోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. బాత్రూంలో విడిచిన బట్టలను ఉంచుకోకూడదు. ఆహారం, నీరు: కాచి, చల్లార్చిన నీటినే త్రాగాలి. వేడి పదార్థాలనే తినాలి. ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా వంటపాత్రలపై సరిగా మూతలు మూయాలి.

**వైద్య సలహా:** వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (%ూఎజ%)లో సంప్రదించి చికిత్స తీసుకోవాలని, వైద్య సిబ్బంది ఇచ్చిన సలహాలను పాటించాలని డా. భాస్కర్ కోరారు.

**అధికారులకు ఆదేశాలు:** వైద్యాధికారులు, సిబ్బంది పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండి ప్రతి రోజు ఫీవర్ సర్వే నిర్వహించాలి. అవసరమైన వారిని %ూఎజ%లకు, అక్కడి నుండి ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించి వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

## మొంథా తుఫాను ప్రభావం వల్ల నంద్యాల రైతులు తీవ్రంగా నష్టపోయారు

**ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని ఎస్ డి పి ఐ డిమాండ్.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. మొంథా తుఫాను ప్రభావం వల్ల నంద్యాల జిల్లా చుట్టుపక్కల ప్రాంతాలలో పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతులు భారీ నష్టాన్ని చవిచూశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులను గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్ డి పి ఐ) నంద్యాల జిల్లా డిమాండ్ చేసింది. నంద్యాల పరిసర ప్రాంతాలలో తుఫాను ప్రభావం వల్ల జలమయమైనా లోతట్టు ప్రాంతాలను ఎస్ డి పి ఐ జిల్లా నాయకులు పరిశీలించారు.ఈ సందరరేగా ఎస్ డి పి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ హుస్సేన్ మాట్లాడుతూ“మొంథా తుఫాను కారణంగా పంటలు నాశనం అయ్యాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక సహాయక ప్యాకేజీని ప్రకటించి రైతులను ఆదుకోవాలి” అని తెలిపారు. ఎస్ డి పి ఐ నంద్యాల అసెంబ్లీ అధ్యక్షులు వి. హనీఫ్ మాట్లాడుతూ “ప్రభుత్వం రైతుల సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కరించాలి. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస చర్యలు వేగంగా చేపట్టాలి” అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ జిల్లా కోశాధికారి సమీవుల్లా ఖాన్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మక్బూల్ హుస్సేన్, కోశాధికారి నూరుల్లా, కమిటీ సభ్యులు అత్తర్ హుస్సేన్, రిద్వానాలం, షఫీ, మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ సంతకాల సేకరణ...

**రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకోవడం మనందరి బాధ్యత.**

**పెద్దకడుబూరు మండలం చిన్నతుబళం గ్రామంలో వైసీపీ నేతల ప్రజా సంతకాల సేకరణ...**

( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం అక్టోబర్ 29 :- మెడికల్ కళాశాలల పీపీపీ విధానాన్ని నిరసిస్తూ మండలం పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో బుధవారం వైసీపీ నేతలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాలతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామ వైసీపీ నేతలు వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రజలకు విద్య, వైద్యం దూరం చేయడానికే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు పీపీపీ విధానాన్ని తెచ్చారన్నారు. పీపీపీ విధానంతో రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరగబోతోందని, పీపీపీ విధానానికి వ్యతిరేకంగా వైసీపీ పార్టీ పోరాటం చేస్తుందని ఇందుకు ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో మద్దతూ తెలపాలని, ప్రతి ఒక్కరూ కోటి సంతకాల సేకరణలో పాల్గొనాలని కోరారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, స్టేట్ ఎగ్జికిటివ్ మెంబర్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రాంమోహన్ రెడ్డి , చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా రైతు అధికార పత్తినిధి రవిచంద్ర రెడ్డి సమక్షంలో చిన్నతుంబలం గ్రామం వైస్సార్సీపీ నాయకులు చిన్న వీరేష్, ఉసెని, లింగన్న గౌడ్, యోహాను, గోసిలి మహాదేవ, గుండాలి మహాదేవ, సి. నారాయణ, ఎచ్. శాంతప్ప, మాల వీరేష్, హరిజన ఉసెని,ఇషాక్, మత్స్య సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద వీరేష్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...





## ప్రభుత్వ పాఠశాలలో పిచ్చి మొక్కల తొలగింపు

### గ్రామ ఉప సర్పంచ్ బి.సవారప్ప




హొళగుంద. పల్లె వెలుగు అక్టోబర్ 29 మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను బుధవారం గ్రామ ఉపసర్పంచ్ బి.సవారప్ప తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఆయన తెలిపారు. అనంతరం జెసిబి సహాయంతో చెత్తాచెదారాలను, వ్యర్థ పదార్థాలను పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న మట్టి మిద్దెలు తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే..

### నష్టపోయిన ప్రతి రైతుకు ప్రతి కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందిస్తాం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి...



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలోని కొర్రపోలూరు, పెసరవాయి, కరీమద్దెల, దుర్వేసి గ్రామాల్లో వర్షాల కారణంగా రైతుల మొక్కజొన్న పంటలు, మొలకెత్తిన మినుముల పంటలు నష్టపోవడం, పలు గ్రామాలలో ఇంటి మిద్దెలు కూలిపోయిన ప్రాంతాలను తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మట్టి మిద్దెలు కూలిపోవడం వలన ఎలాంటి ప్రాణ నష్టం ఎక్కడ జరగలేదు ఇది భగవంతుడి దయ అని ఆమె తెలిపారు, ఈ తుఫాను ప్రభావం వలన దెబ్బతిన్న మట్టి మిద్దెలను తక్షణమే గడివేముల మండల తాసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, గ ృహ నిర్మాణ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు ను ప్రభుత్వం నుంచి బిల్డింగులు గ ృహ నివాసం ఏర్పాటు, తడిసిన ధాన్యం రైతులను , ఎంతవరకు నష్టం జరిగిందో అన్ని విధాల సహాయ సహకార చర్యలు చేపట్టి ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ సహకారాలను అందేలా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది, కొంతమంది రైతులు పొలాల్లోనే సోయాబీన్ పంటలు దెబ్బతిన్న వాటిని కూడా ప్రభుత్వం నష్టపరిహారం అందించే విధంగా కచ్చితంగా చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో గడివేముల మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి. పంట రామచంద్ర రెడ్డి.ఒడ్డు లక్ష్మీదేవి సుభద్రమ్మ. ఆలీ భాష, సుదర్శన్ రెడ్డి, జయచంద్ర రెడ్డి, మల్లికార్జున, గడివేముల ఎస్సై సి సి నాగార్జున రెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది,గ్రామ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం సీతారామపురం గ్రామ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మ ృతి చెందారని మహానంది ఎస్ ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. చింత పూత చిన్న నరసింహుడు గ్రామ సమీపంలోని బహిర్భూమికి వెళు న్నారన్నారు. అదే సమయంలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మ ృతి చెందారని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు.

## స్థల దాతలు ఎవరైనా ముందుకొస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం.

### వైద్యాధికారి ముఖేష్ కుమార్.



శిరివెళ్ళ :- పల్లె వెలుగు మండల కేంద్రంలోని స్థానిక మూడవ సచివాలయం పరిధిలో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ కొరకు 15 ఫైనాన్స్ బడ్జెట్ లో నిధులు మంజూరు చేస్తారని వైద్యాధికారి ముఖేష్ కుమార్ తెలిపారు. ఈ సంద రరేగా ఆయనమాట్లాడుతూ 9-10,-11-,12-,13-వార్డుల పరిధిలో ఐదు సెంట్ల స్థలము ఆసుపత్రి నిర్మాణము కొరకు ఇవ్వగల స్థల దాతలు ముందుకు వస్తే ఆస్పత్రి నిర్మాణము చేపట్టడం జరుగుతుందని అన్నారు . దాతలు ఎవరైనా ముందుకు వస్తే ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ను ఏర్పాటు చేస్తామని వైద్యాధికారి ముఖేష్ కుమార్ తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజాభిప్రాయ సేకరణ...

- పీపీపీ విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ప్రజలకు అండగా వైసీపీ
- ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు చిన్నతుంబలం, బాపురం గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ.
- కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కేపీ. యల్లప్ప, మండల ఇంటలెక్చువల్ వింగ్ అధ్యక్షుడు బ్రమ్మయ్య ఆచారి, వైసీపీ నేత హనుమంత రెడ్డి...



( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం అక్టోబర్ 29 :- మంత్రాలయం నియోజకవర్గ శాసనసభ సభ్యులు వై. బాలనాగిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్ఇసీ మెంబర్ ఆర్.పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ బి. రామ్మోహన్ రెడ్డి సూచనలతో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమంలో భాగంగా పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామం మరియు బాపురం గ్రామంలో బుధువారం ప్రజాభిప్రాయం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు... ఈ సందరరేగా మంత్రాలయం నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కేపీ. యల్లప్ప చిన్నతుంబలం మాజీ ఎంపీటీసీ మరియు బాపురం గ్రామ వైసీపీ నాయకులు బి. హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల విద్య, వైద్యం రంగాల్లో కలిగే నష్టాలను గ్రామ ప్రజలకు వివరించారు. ప్రజలు స్వఛరేదంగా సంతకాల సేకరణలో పాల్గొనడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సోమప్పదని, లింగన్న గౌడ్, మధిరీ రాముడు, బొడ్డన్న, వలిభాష, పప్పు నజీర్, చెన్న బసవ గౌడ్, శట్టుమన్న ముకప్ప, మాజీ డీలర్, 194వ బూత్ కన్వీనర్ బోయ కడబూరి, చెవుల లక్ష్మన్న, కందనాతి మహాదేవ, మండల ఇంటలెక్చువల్ వింగ్ అధ్యక్షులు కె.బ్రహ్మయ్య, బరికి మల్లయ్య, మాజీ వివోఏ ఇస్మాయిల్, మండల వాలంటీర్స్ విభాగం అధ్యక్షులు కె. నరసింహ ఆచారి, ప్రభుదాస్, బుడజగ్గుల సునీల్, కురువ బజారి, వడ్డే బీముడు, కౌడి వీరేష్, గ్రామ ప్రజలు మరియు రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## నల్లమల ఘాట్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు..



మహానంది, పల్లె వెలుగు నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల ఘాట్ రోడ్డులో మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు మంగళవారం అర్ధరాత్రి రోడ్డుకు అడ్డంగా భారీ వ ృక్షం నేలకొరిగింది. మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి, రోడ్డు విభాగం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని జేసీబీ సహాయంతో వ ృక్షాన్ని పక్కకు తొలగించారు. నల్లమల ఘాట్లో ప్రయాణించేవారు సురక్షితంగా ప్రయాణించి, జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సూచించారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన:ఎమ్మెల్యే గౌరు చరిత



పాణ్యం, అక్టోబర్ 29, పల్లె వెలుగు: మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో పాణ్యం మండలం తొగర్చేడు, పాణ్యం గ్రామంలో ఎమ్మార్వో నరేంద్ర నాథ్ రెడ్డి,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,ఇతర అధికారులతో కలిసి దెబ్బతిన్న పంట పొలాలను,కూలిన మట్టి మిద్దెలను ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సందర్శించారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందవద్దనీ, ప్రభుత్వం మీకు అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, విద్యుత్ సంబంధిత అధికారులు ఇప్పటికే సహాయక చర్యలు చేపడుతున్నారని వివరించారు. ముఖ్యంగా ఇళ్ల నుంచి ఎవరు బయటికి రావద్దనీ, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో,మట్టి ఇండ్లలో, విద్యుత్ స్థంబాల వద్ద ఎవ్వరూ ఉండకూడదని సూచించారు. రెవెన్యూ, ఇరిగేషన్,పోలీసు అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజలు ఎవరు కూడా చెరువులు వాగులు ప్రవహిస్తున్న ప్రదేశంలోకి వెళ్లకూడదని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ అధికారి జయప్రకాశ్ రెడ్డి,సీఐ కిరణ్ కుమార్ రెడ్డి,ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ జయరాం రెడ్డి,ఎంపీటీసీ రంగా రమేష్,దేవదానం, రమణమూర్తి,ఖాదర్ బాషా,సుబ్బయ్య ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## అయ్యన్న నగర్ వీఎస్ఎస్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక.

మహానంది, పల్లె వెలుగు మహానందిలోని అయ్యన్న నగర్ గ్రామంలో విఎస్ఎస్ కమిటీ ఎన్నికలను డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ అనురాగ్ మీనా, జెడ్ నాసిర్జా ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం వీఎస్ఎస్ అధ్యక్షులుగా పెద్ద కాయల రాజు, ఉపాధ్యక్షులుగా తలారి కామాక్షి గార్లను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో హైమావతి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రామక ృష?, బీట్ ఆఫీసర్లు శ్రీనివాసులు, ప్రతాప్, పరమేశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## టిడిపి నాయకుడి మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలో ఉన్నటువంటి కొర్రపోలూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కామేశ్వరరావు గారి మ ృతికి పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి నివాళులు అర్పించారు. టిడిపి పార్టీకి క ృషి చేసిన ఆయనకు సేవలు మరువలేని తెలిపారు. ఆ కుటుంబానికి టిడిపి పార్టీ తరపున ఎల్లవేళలా మా సహాయ సహకారాలు అందిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు జయన్న,మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి (గడివేముల సహకారం సంఘం అధ్యక్షులు) మండల నాయకులు టిడిపికార్యకర్తలు పాల్గొన్నారు..

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



దొర్నిపాడుఅక్టోబర్ 29 పల్లె వెలుగు న్యూస్ మండలంలోని ఆయా గ్రామాలలో రైతులు సాగుచేసిన పంట పొలాలనుబుధవారంవ్యవసాయ శాఖ అధికారులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు దొర్నిపాడు మండలం లోని వివిధ వరి సెనగ మొక్కజొన్న మిరప పెసర మినుము ప్రత్తి పొలాలను సందర్శించారు. మొంతా తుపాను వలన పలు వాగులు, వంకలు పొంగి ఆ నీరు వ్యవసాయ పొలాలను నష్టపరచడాన్ని నమోదు చేసుకున్నారు ,అలాగే ఆయా పంటలలో వచ్చిన తెగులు కీటకాలను గుర్తించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు వ్యవసాయ పరిశోధనా స్థానం శాసవేత్తలు డాక్టర్ పి. కవిత, డాక్టర్ బి. వి. రవి ప్రకాష్ రెడ్డి శ్రీమతి ఎస్. రమాదేవి, కోయిలకుంట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ ఎన్ సుధాకర్ దొర్నిపాడు ఏవో శ్రీమతి ప్రమీల,ఏఈఓలు, విఎఎలు,రైతులు పాల్గొన్నారు.

## " ముంచుకోస్తున్న మొంథా తుఫాన్"

### ఆపద సహాయం కొరకు 112 కు డైయల్ చేయండి.లి

- అప్రమత్తంగా ఉండాలని పెద్దకడుబూరు మండల ప్రజలకు సీఐ హెచ్చరిక...
- కోసిగి సర్కిల్ సీఐ మంజునాథ్ ప్రజలకు పలు సూచనలు వెల్లడి...



( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం అక్టోబర్ 29 :- ఏపి రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వారి మొంథా తుఫాన్ హెచ్చరిక మేరకు పెద్దకడుబూరు మండల ప్రజలందరికీ పోలీసు వారి హెచ్చరికలు తెలుపుతూ బుధువారం కోసిగి సర్కిల్ సీఐ మంజునాథ్ పత్రిక సమావేశంలో ప్రజలకు పలు సూచనలు వెల్లడించారు... 1. తుఫాన్ కారణంగా వర్షాలు ఎక్కువ కురుస్తున్నందువల్ల ప్రజలు అత్యవసరమైతేనే బయటికి రావాలని కోరడమైనది. 2. ప్రజలు వీలైనంతవరకు ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సిందిగా కోరడమైనది. 3. ఉధ ృతంగా ప్రవహిస్తున్నటువంటి వాగులు, వంకలు ఎటువంటి పరిస్థితుల్లోనూ దాటడానికి ప్రయత్నం చేయరాదు. 4. నది పరివాహక మరియు చెరువు ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలు నది యొక్క ఉధ ృతిని పరిశీలిస్తూ తగు జాగ్రత్తలు వహించవలెను. 5. పాత భవనాలలో నివసిస్తున్న ప్రజలు తుఫాను తీవ్రత ద ృష్ట్యా, సురక్షిత ప్రాంతాల్లో నివాసం ఉండాలని కోరడమైనది. 6. తుఫాన్ కారణంగా కరెంటు స్తంభాల యందు కరెంటు ప్రవహించే అవకాశం ఉంది కనుక ఎటువంటి పరిస్థితుల్లోనూ కరెంటు పోల్ లను, కరెంటు వైర్లను తాకరాదు. 7. తుఫాన్ ప్రభావం వుండి వర్షాలు కురిసే సమయాల్లో పెద్ద చెట్ల కింద వుంటే చెట్లు కూలి ప్రమాదం జరిగే అవకాశం వుంది. 8. తుఫానుకు సంబంధించినటువంటి ఎటువంటి ఆపద కలిగిన యెడల 112 నంబరు కు ఫోన్ చేసి పోలీస్ వారిని గాని, రెవెన్యూ వారిని గాని సహాయం కొరకు సంప్రదించవలెనని కోరడమైనది...

## అధైర్య పడవద్దు ఆదుకుంటా - ఎమ్మెల్యే బుడ్డా



బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 29: వరద బాధితులు ఎవరు కూడా అధైర్య పడాల్సిన పనిలేదని అందరిని ఆదుకుంటానని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. తుఫాను ప్రభావం కారణంగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం చిన్నదేవలాపురం గ్రామాలు నీటి మునగకు గురి అయిన ప్రాంతాలను బుధవారం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గ్రామాలలో పర్యటించి బాధితులను పరామర్శించారు. నీటి మునగకు గురైన బాధితుల ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా అందరిని ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ మేరకు రెండు గ్రామాలలో మునగ బాధితులకు సంబంధించిన జాబితాను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి మునకకు గురి అయి నష్టపోయిన రైతు సోదరులను కూడా ఆదుకోవడం జరుగుతుందని ప్రభుత్వం నుండి నష్టపరిహారం అం ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూస్తానని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు. చిన్నదేవులాపురం గ్రామానికి సమీపంలో ఉన్న మంగలేటి కాలువను కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని పొలాలను సాగు చేస్తున్నారని బాధితులు ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేశారు. కాలువను అక్రమంగా ఆక్రమించుకొని పొలాలను సాగు చేస్తూ ఉండటం వల్ల మంగళేటి కాలువ సామర్థ్యం పూర్తిగా కుచించుకొని పోయిందని ఈ కారణంగానే భారీ వర్షాలు కురవడం వల్ల కాలువలో నీరు ఉప్పొంగిపోయి గ్రామాలు నీటి మునగకు గురయ్యాయని కూడా బాధితులు ఎమ్మెల్యే ద ృష్టికి తెచ్చారు. ఈ విషయంలో అందరూ సహకరిస్తే మంగలేటి కాల్వలో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే బాధితులతో పేర్కొన్నారు. అదిగాక రెండు గ్రామాలలో ప్రధాన రోడ్లను ఆక్రమించుకొని ప్రజలకు ఇబ్బందులను కలుగ జెస్తున్నారని ఈ విషయంలో కూడా అందరూ సహకరిస్తే రోడ్లను వెడల్పు చేసే పనులకు పూనుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ము మ్మడి నాగ క ృషా?రెడ్డి తో పాటు తెలుగంగ కాలువల డిస్ట్రిబ్యూటరరీల ఉపాధ్యక్షుడు కంచర్ల మనోహర్ చౌదరి తో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి.





**జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్.**
**మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా చర్యలు.**
**ఆపదలో ఉన్నవారిని మానవత్వంతో ఆదుకోవాలి.**
**అడిషనల్ ఎస్పీ యోగేంద్ర బాబు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు రెవెన్యూ, వ్యవసాయ, ఉన్నత విద్యా, తదితర శాఖల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణ అమలుపై సంబంధిత కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ....జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిదిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైతే మత్తు పదార్థాలు లభ్యమవుతున్నాయో ఆయా ప్రదేశాలను గుర్తించి పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు అధికారులు క ృషి చేయాలన్నారు. అన్ని విద్యాసంస్థలు కళాశాలల్లో విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు నియంత్రణపై సంపూర? అవగాహన కల్పించాలని కళాశాలల యాజమాన్య కమిటీలకు సూచించారు. ముఖ్యమైన కూడళ్లలో మాదక ద్రవ్యాల వినియోగ నియంత్రణకు సంబందించి హెూర్డింగ్ లను ఏర్పాటు చేసి యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా చూడాలన్నారు.

అడిషనల్ ఎస్పీ యోగేంద్ర బాబు మాట్లాడుతూ.... జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మత్తు పదార్థాల నియంత్రణకు తమ వంతు బాధ్యతగా పనిచేస్తున్నామన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధించి కళాశాలలో పాఠశాలలో ముఖ్యమైన కూడలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకొని తమకు తోచిన సాయం చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లలు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదాం



**కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖం**
**ఏ, బి, సి క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేలా సిఎం చర్చిస్త**
**స్మార్ట్ సిటీ పనులకు సైతం వినియోగం**
**మెడికల్ కాలేజీ షాపులపై కోర్టు తీర్పు అమలు**
**నగరపాలక అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరాన్ని అన్ని విధాలా అభివ ృద్ధి చేస్తూ, అగ్రగామిగా నిలుపుతామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో కమిషనర్ పి. విశ్వనాథ్‌తో కలిసి అన్ని విభాగాల అధికారులు, అమినిటీస్ కార్యదర్శులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ముందుగా నగరంలో రూ.12.62 కోట్లతో జరుగుతున్న 62 అభివ ృద్ధి పనులపై కాంట్రాక్టర్ల వారీగా సమీక్ష నిర్వహించారు. జాప్యం జరుగుతున్న పనులపై మంత్రి అసంత ృప్తి వ్యక్తం చేశారు. ఆలస్యం చేసే కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందరరేగా మంత్రి భరత్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కర్నూలుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రగతిలో ముఖ్య స్థానాన్ని ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సుముఖంగా ఉందని, దీన్ని నగర శివార్లలో కాకుండా ఏ, బి, సి క్యాంపుల్లో ఏర్పాటు చేసే అంశంపై ఇటీవల విదేశీ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి సైతం దీనిపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. వాటిలోనే స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పనుల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బుధవారపేట మెడికల్ కాలేజీ మలుపు వద్ద ఉన్న షాపుల తొలగింపుపై న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. తరువాత రహదారుల విస్తరణ, పారిశుధ్యం, టిడ్కో గ ృహాలు, గత సమావేశాల్లో తీసుకున్న నిర?యాల అమలు పురోగతి తదితర అంశాలపై నగరపాలక అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఇన్‌చార్జ్ ఎస్ఇ శేషసాయి, ఆర్ఓలు జునైద్, స్వర?లత, వాజిద్, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.



# ఐఎంఏ నంద్యాల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక.



**అధ్యక్షులుగా డాక్టర్ కె. శ్రీనివాసరావు.**
**కార్యదర్శిగా డాక్టర్ మహమ్మద్ రఫీ.**
**45 మందితో కార్యవర్గం ఏర్పాటు.**
**రెండు సంవత్సరాల పదవీకాలం.**
**నవంబర్ 11న ప్రమాణ స్వీకారం.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. భారత జాతీయ వైద్య సంఘం అనుబంధంగా నంద్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 500 మంది వైద్యులు సభ్యులు గా ఉన్న నంద్యాల ఐఎమ్ఎ కు రెండు సంవత్సరాల పదవీకాలం కోసం 45 మందితో కూడిన పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఐఎంఏ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి ఎన్నికల అధికారిగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.

ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష?, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనీల్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ ప్రస్తుత అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు . 2025-26 వ సంవత్సరానికి అధ్యక్షులుగా కర్నూలు వైద్య విధాన పరిషత్ అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కె. శ్రీనివాసరావు, 26 - 27 వ సంవత్సరానికి డాక్టర్ పనిల్ కుమార్ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. మిగిలిన కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుంది. కార్యదర్శిగా డాక్టర్ మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ నాగమణి, డాక్టర్ భార్గవర్ధన్ రెడ్డి, డాక్టర్ పెసల అశోక్ ,డాక్టర్ హరిత కోశాధికారిగా, డాక్టర్ షబ్నం, డాక్టర్ ఫ్రాంక్ మోహన్ సంయుక్త కార్యదర్శులుగా, డాక్టర్ కిషోర్, డాక్టర్ ఫణీంద్ర రెడ్డి నిర్వాహక కార్యదర్శులుగా, సహ కోశాధికారిగా డాక్టర్ లలిత లను ఎన్నుకున్నారు. అదేవిధంగా వివిధ విభాగాలకు సమన్వయకర్తలుగా మహిళా విభాగానికి డాక్టర్ కల్పన, మిషన్ పింక్ హెల్త్ విభాగానికి డాక్టర్ అరిఫా బాను, అకాడమిక్ విభాగానికి డాక్టర్ సుసుమ, వైద్య సంక్షేమ విభాగానికి డాక్టర్ రవికాంత్ రెడ్డి, ప్రొఫెషనల్ ఇన్సూరెన్స్ విభాగానికి డాక్టర్ గెలివి సిద్ధార్థ లు బాధ్యతలు నిర్వహిస్తారు. కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ విజయబాబు, డాక్టర్ రాధికా జ్యోతి, డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి ,డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ క్రాంతి చైతన్య, డాక్టర్ దిలీప్ కుమార్ రెడ్డి ,డాక్టర్ బండి భరత్ కుమార్ రెడ్డి ,డాక్టర్ వి.వి.ఎం. మురళి ,డాక్టర్ మహమూద్,డాక్టర్ మణిదీప్, డాక్టర్ సంపత్ రెడ్డి ,డాక్టర్ అనిత, డాక్టర్ రవితేజ, డాక్టర్ విష?ప్రియ లను ఎన్నుకున్నారు. ఐఎంఏ రాష్ట్ర శాఖ లో నాయకులుగా ఉన్న మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవిక ృష?,మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ వసుధ,రాష్ట్ర ప్రొఫెషనల్ ఇన్సూరెన్స్ స్కీమ్ వైస్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్,నంద్యాల ఐఎంఏ తక్షణ మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ నంద్యాల కు గతంలో అధ్యక్షులుగా పని చేసిన డాక్టర్ సహదేవుడు,డాక్టర్ ఆదినారాయణ,డాక్టర్ వేణుగోపాల్ గుప్తా,డాక్టర్ వినోద్ కుమార్,డాక్టర్ జఫరుల్లా ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యవర్గ సమావేశాల్లో పాల్గొంటారు. ఐ ఎమ్ ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ ఐఎంఏ ద్వారా గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో, పట్టణ వాడ లలో వైద్య శిబిరాలను నిర్వహించాలని, వైద్యుల పరిజ్ఞానాన్ని నిత్య నూతనంగా అభివ ృద్ధి చేసుకోవడానికి నిరంతర వైద్య విద్య సదస్సులు నిర్వహించాలని కోరారు. నూతన అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 50 సంవత్సరాల చరిత్ర గల నంద్యాల ఐఎంఏ కీర్తి ప్రతిష్టలు నిలబెట్టే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యదర్శిగా ఎన్నుకోబడ్డ డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తామన్నారు. డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 11వ తేదీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహిస్తామని తెలిపారు.



## లోతట్టు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు:

**మండల రెవెన్యూ అధికారి విజయ శ్రీ :**
**ఈవో అశ్విని కుమార్:**



శిరివెళ్ళ: పల్లె వెలుగు – ఎర్రగుంట్ల గ్రామం మండల పరిధిలోని ఎర్రగుంట్ల – ఎస్సీ కాలనీ బీసీ కాలనీలో గత రెండు రోజులు నుండి మోంథా తుఫాన్ వలన లోతట్టు ప్రాంతాల పరిశీలించారు. నీళ్లు బయటకు వెళ్లేందుకు జెసిపి సహాయంతో ఏర్పాట్లు చేశారు. మరియు విద్యుత్ శాఖకు అంతరాయం కలిగించే చెట్లను తొలగించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు ఎంపిటిసి కమతం జయరాం రెడ్డి, ఈవో అశ్విన్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది, మరియు శీలం లక్ష్మీప్రసాద్, కమతం సుబ్బారెడ్డి, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శాఖ స్వచ్ఛత సంకల్ప్ 5.0 ఆధ్వర్యంలో మొక్కలు నాటుట



పాణ్యం, అక్టోబర్ 29, పల్లె వెలుగు: నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని పాణ్యం ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ అంజన్ కుమార్ అధికారులకు సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శాఖ స్వఛతే సంకల్ప్ 5.0 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ అంజన్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధికారులతో కలిసి మొక్కలను నాటి నీరు పోశారు.ఈ సందరరేగా ఎస్బిఐ అధికారులు మాట్లాడుతూ జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారమని,పర్యావరణ సంరక్షణ అందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో వరలక్ష్మి,సీనియర్ అసిస్టెంట్ రమణ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, స్టేట్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిదని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...ఆలూరు మండలం హులేబీడు గ్రామానికి చెందిన గొల్ల నాగన్న కి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద అందిన ఆర్థిక సహాయాన్ని ఎంపీ తన కార్యాలయంలో అందజేశారు. నాగన్న అనారోగ్య సమస్యలతో ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందాడు... అనంతరం వైద్య ఖర్చుల కోసం ఎంపీ నాగరాజును సంప్రదించి, ఆయన సిఫార్సు తో సీ.ఎం రీలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకోగా రూ.50,431 మంజూరు అయ్యాయి...కాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందెందుకు సహకారం అందించిన ఎంపీ కి లబ్దిదారుడు క ృతజ్ఞతలు తెలిపారు...అనంతరం ఎంపీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు..

## అధిక వర్షాల సమయంలో రైతులు తీసుకోవాల్సినటువంటి చర్యలు.

**వివిధ పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి**

సి బెళగల్ పల్లెవెలుగు అక్టోబర్ 29 మొంథా తుఫాన్ ప్రభావంతో అధిక వర్షాలతో వివిధ రకాల పంటల్లో పాటించాల్సినవ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ యాజమాన్య పద్ధతుల గురించి వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా పత్తి పంటలో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలను ప్రస్తుతం పత్తి పంట నందు కాయ పక్వదశ మరియు కాయ పగిలే మరియు పత్తితీత దశలో ఉందని అధిక వర్షాలతో పత్తి పంటలో నీరు నిలువ ఉండకుండా తీసేయాలని తెలిపారు. నీరు నిల్వ ఉండడం వల్ల కాయ రాలిపోతుందని తెలిపారు. దీన్ని నివారణకు పై పాటుగా ఒక లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా మరియు 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ను కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. పత్తిలో కాయ కుళ్ళు మరియు ఆకుమచ్చ తెగులు నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా ఒక మిల్లి లీటర్ ప్రొపికొనజోల్ లేదా ఒక గ్రాము కప్టాన్ మరియు హెక్సా కొనజోల్ కలిపి పిచికారి చేసుకోవడం వల్ల కాయ కుళ్ళు తెగుళ్లు నివారించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా వరి పంటలో అధికంగా నీరు ఉన్నప్పుడు పంట కాలువల ద్వారా ఎప్పటికప్పుడు బయటికి పంపించాలని తెలియజేశారు. వర్షం తగ్గిన తర్వాత 20 కిలోల యూరియా 20 కిలోల మీరట పొటాషిను కలిపి చల్లుకోవాలని తెలిపారు. ప్రస్తుతం వరి పంటలో అగ్గి తెగులు మరియు బ్యాక్టీరియా ఎండు తెగులు ఆశిస్తుందని తెలిపారు. దీని నివారణకు అగ్గి తెగులు నివారణకు ఒక లీటర్ నీటికి 0.6 గ్రాముల ట్రైసైక్లోజల్ మరియు బ్యాక్టీరియా ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ మరియు మూడు గ్రాముల ప్లాంటోమైసిన్ ను కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎరువుల యాజమాన్యం నత్రజని ఎరువుల వాడకాన్ని నిలిపివేయాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం రబి సీజన్ సాగు అవుతున్నందున రబీలో సాగు చేసేటువంటి శనగ పంటలో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం రాబోయే రెండు రోజుల వరకు తుఫాన్ కారణంగా వ్యవసాయ అధికారి పత్తి తీత పనులు మరియు వ్యవసాయ పనులను వాయిదా వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది వీఏఏ ఆసిఫ్ మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.



# మహానంది మండలంలో మొంథా తుఫాన్ బీభత్సం..





**పొంగి పొర్లిన వాగులు వంకలు..**
**నిలిచిపోయిన రాకపోకలు..**
**లోతట్టు ప్రాంతాలు జలమయం..**
**నీట మునిగిన పంటలు..**

## అన్నదాతల కష్టాలు..

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలంలో మొంథా తుఫాన్ బీభత్సం సృష్టించింది.గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.ఎం సి ఫారం గ్రామ సమీపంలోని పాలేరు వాగు,బుక్కాపురం అలుగు, బొల్లవరం రాళ్లవాగు, నంది పల్లె బిడ్జి వద్ద పాలేరు వాగులు ఉదృతంగా ప్రవహించడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. నంది పల్లె, ఆర్ఎస్ గాజులపల్లి, గాజులపల్లె, అబ్బీపురం గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మండలంలోని అరటి, మొక్కజొన్న, పసుపు, వరి పంటల్లో వరద నీరు భారీగా చేరడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నంది పల్లె, ఆర్ఎస్ గాజుల పల్లె, గాజులపల్లె ప్రాంతాల్లో తహసిల్దార్ రమాదేవి పర్యటించారు. సర్పంచ్ అస్లాం భాష, టిడిపి నాయకులు పాశం శ్రీనివాసులు ఆర్ఎస్ గాజుల పల్లె చెంచు కాలనీ లోని గిరిజనుల సమస్యల గురించి వివరించారు. అనంతరం మరకత లింగేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకులు మస్తాన్ రావు ఆధ్వర్యంలో తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌలా అన్నదాన వితరణ చేశారు.





# డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

**- డా. కె. వేణుగోపాల్**




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై యువత, విద్యార్థులకు అవగాహన ఉండాలని, మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్ పిలుపునిచ్చారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెట్కూరు ఆధ్వర్యంలో కర్నూలు బి.క్యాంపులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల వ్యసనం – పర్యవసానాలు, సైబర్ క్రైమ్ అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా డా. వేణుగోపాల్ మాట్లాడుతూ, డ్రగ్స్కు అలవాటు పడితే విలువైన జీవితాన్ని కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పెరుగుతున్న ఆధునిక జీవన శైలి, ఒత్తిడి కారణంగా చాలా మంది యువత డ్రగ్స్ వాడకానికి బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వినియోగం వలన యువత, సమాజంపై పడుతున్న దుష్ఫలితాలను ఆయన వివరించారు.యువతకు డ్రగ్స్ అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. డ్రగ్స్, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు కృషి చేయాలని ఆయన ఉదౌటించారు.కళాశాల ప్రిన్సిపాల్ పి. సరళా దేవి మాట్లాడుతూ, యువత చదువుకునే వయస్సులో చదువుపైనే దృష్టి పెట్టాలని సూచించారు. విరామ సమయంలో క్రీడల్లో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని, ఇంట్లో కుటుంబ సభ్యులు, మిత్రులతో సమయం గడపాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్యామ్ బాబు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి



**సి బెళగల్ పల్లె వెలుగు అక్టోబర్ 29** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరమని, పేద ప్రజలకు ఆర్థిక అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు.సి బెళగల్ మండలం కంపాడు( కంబదహాల) గ్రామానికి చెందిన డి నాగన్న అనారోగ్యకారణాలవల్ల చికిత్స పొందుతూ మరణించారు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 49,578 రూపాయల చెక్కును బుధవారం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అందజేశారు. ఆపదలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సామాన్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవిని లాంటిదని అన్నారు. చెక్కును తీసుకున్న బాధితులు సీఎం చంద్రబాబు నాయుడుకి డి విషు?వర్ధన్ రెడ్డికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి కృతజ్ఞతలు తెలిపారు

## ఆల్ ఇండియా జమీయత్ ఉలమా హింద్

### గూడూరు మండల అధ్యక్షునిగా ఆఫీస్ ఖాజీ మొహమ్మద్ హనీఫ్



**గూడూరు పల్లెవెలుగు అక్టోబర్ 29** ఆల్ ఇండియా జమీయత్ ఉలమా హింద్ గూడూరు మండల అధ్యక్షునిగా ఆఫీస్ ఖాజీ మహమ్మద్ హనీఫ్ ను ఎన్నుకున్నట్లు ఆల్ ఇండియా జమ్మియత్ ఉలమ హింద్ అధ్యక్షులు మౌలానా సయ్యద్ మొహమ్మద్ అసద్ మదని మరియు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మౌలానా డాక్టర్ ఖాజీ అబ్దుల్ మజీద్ తెలిపారు ఈ సందరరేగా మండల అధ్యక్షునిగా ఎన్నుకోబడిన హాజీ అనీఫ్ ను ఆల్ ఇండియా జమీయత్ ఉలమా హింద్ సమస్త వారు హనీఫ్ ను ఘనంగా సన్మానించారు ఈ సందరరేగా మండల అధ్యక్షుడు ఆఫీస్ ఖాజీ మొహమ్మద్ హనీఫ్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు మీ అందరికీ నా కృతజ్ఞతలు అని తెలిపారు ఆల్ ఇండియా జమ్మియత్ ఉలమా హింద్ సమస్త 1919లో స్థాపించబడినదని ఇది పాన్ ఇస్లామిక్ ఖిలాఫత్ ఉద్యమంలో పాల్గొడం ద్వారా స్వాతంత్ర్య పోరాటంలో ప్రధాన పాత్ర పోషించిందని అన్నారు ఈ సంస్థ దేవ్ బంది పండితులు భారతదేశ విభజనను బలంగా వ్యతిరేకిచ్చిందని అన్నారు వారు భిన్నత్వంలో ఏకత్వం అనే భారత దేశ చారిత్రక గుర్తింపు ఆధారంగా మత జాతీయవాదానికి వ్యతిరేకంగా వాదించిందని అన్నారు ఈ సంస్థ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యపాత్ర పోషించిందని అని తెలిపారు దేశంలో లౌకిక రాజ్యాంగాన్ని రూపొందించడంలో ముఖ్యపాత్ర పోషించని అన్నారు భారత స్వాతంత్ర్య పోరాటంలో అనేకమంది పండితులు జైలు శిక్ష అనుభవించడం జరిగిందని అన్నారు 1857లో తిరుగుబాటు కాలంలో అంతకుముందు జరిగిన సాయుధ పోరాటంలో కూడా వేల సంఖ్యలో ఉలమాలు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి అమరులు అయ్యారని ఈ సమస్త చరిత్రలో నమోదు చేయబడి ఉందని అన్నారు స్వాతంత్రం తరువాత భారతదేశాన్ని లౌకిక రాజ్యాంగ మరియు లౌకిక రాజ్యాంగాన్ని రూపొందించడంలో ముఖ్య కృషి చేసింది అని అన్నారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ రసూల్ ఆఫీస్ అబ్దుల్ ఖాదిర్ సాబ్ అసాద్ నూరి ఆఫీస్ అమీనుల్లా మౌలానా అబ్దుల్ ఖాదిరి ఆఫీస్ చాంద్బాషా ఆఫీస్ మొహమ్మద్ ఉమర్ ఆఫీస్ ఇమ్రాన్ ఆఫీస్ అక్బర్ ఆఫీస్ ముజామిల్ ఆఫీస్ అబ్దుల్ రజాక్ మౌలానా షావలి ఉల్లా కాశిఫీ ఆఫీస్ ముజాఫర్ ఆఫీస్ హుస్సేన్ డీఎస్ ఉస్మాన్ షేక్ మదర్ ఎన్ సి ఫారుక్ నౌమన్ ఆఫీస్ ముహమ్మద్ జావిద్ ఆఫీస్ మొహమ్మద్ షేక్షా ఎస్ ఏ రెహమాన్ మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## స్టేడియం రోడ్డులో ఈట్ స్ట్రీట్ ఏర్పాటుకు లక్కీ డ్రా

**39 స్టాల్స్ వ్యాపారులకు కేటాయింపు**
**60 స్టాల్స్ ఏర్పాటుకు ప్రణాళిక**
**700 అడుగుల వెడల్పు రహదారిపై నిర్వహణ**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలోని స్టేడియం రోడ్డులో ప్రజల సౌకర్యార్థం ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేయనున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. దీనికి సంబంధించి స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో లక్కి డ్రా నిర్వహించారు. 60 షాపుల నిర్వహణకు ప్రణాళికలో రూపొందించారు. అందులో 39 షాపులను లక్కీ డ్రా ద్వారా కేటాయించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర అభివృద్ధిలో భాగంగా ప్రజల విహారానికి, చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాల కల్పనకు ఈట్ స్ట్రీట్ కీలకంగా నిలుస్తుందని చెప్పారు. 700 అడుగుల వెడల్పు రహదారిపై ఈట్ స్ట్రీట్‌ను ఏర్పాటు చేస్తూ, ఒక్కో స్టాల్‌ను 120 అడుగుల విస్తీర?ంలో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వ్యాపారులకు పారదర్శకంగా షాపులు కేటాయించేందుకు ఈ విధానాన్ని అనుసరించినట్లు తెలిపారు. ఈట్ స్ట్రీట్ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందితే నగర సౌందర్యం మరింత పెరుగుతుందని, పౌరులు మరియు పర్యాటకులు ఆకర్షితులవుతారని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ మనోహర్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్ సుబ్బన్న, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సిఎంఎం భాస్కర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గాజులదిన్నె ప్రాజెక్ట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గోనేగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ ను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పరిశీలించారు.. బుధవారం ఉదయం గోనేగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ ను కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందరరేగా కలెక్టర్ ముందుగా ప్రాజెక్ట్ వద్ద సాగు నీటి సరఫరా పరిస్థితులు, జలాశయం నీటి నిల్వ స్థాయి, సాగు కాల్వల నిర్వహణ పనులు, మరమ్మత్తులు తదితర అంశాల గురించి ఇరిగేషన్ ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు.. 4.5 టి ఎం సి సామర్థ్యం ఉన్న వాటిని 5.5 టి ఎం సి సామర్థ్యం పెంచినందుకు గాను బండ్ ఎత్తు, విస్తీర?ం పెంచుకుంటూ వెళ్ళారని అందుకు సంబంధించిన పనులు, ఇంకా కొన్ని మరమ్మతుల పనులు నిధులు విడుదల కాక ఆగిపోయాయని ఇరిగేషన్ ఎస్ఈ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## పోలీసు క్రీడాకారిణిని అభినందించిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్





**కర్నూలు పల్లె వెలుగు క్రైమ్ అక్టోబర్** జాతీయ పోలీసు జూడో క్లస్టర్ ఆటల పోటీల్లో వెండి , కాంస్యం పథకాలు సాధించిన కర్నూలు ఆర్ముడు రిజర్వుడు ఆర్ ఎస్సై పి. కల్పన ను బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అభినందించారు. 2025 అక్టోబర్ 8 వ తేదీ నుండి అక్టోబర్ 16 వరకు జమ్మూ %డ% కాశ్మీర్ రాష్ట్రంలో జరిగిన 10 వ జాతీయ పోలీసు జూడో క్లస్టర్ ఆటల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున కర్నూలు జిల్లా పోలీసుశాఖ నుండి ఆర్ ఎస్సై కల్పన పాల్గొన్నారు. పెన్కాక్ సిలాట్ లో ఒక వెండి పతకం , కరాటే లో కాంస్య పతక%శీ% ఆర్ ఎస్సై కల్పన సాధించారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని, జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జావేద్ ఉన్నారు.

# నాణ్యత పత్తిని తీసుకువచ్చి సరైన ధరను పొందండి

## రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బత్తిన కుబేర్నాథ్.

**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 29** రాష్ట్ర ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని సీసీఐ ద్వారా పత్తి కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బత్తిన కుబేర్నాథ్ అన్నారు. బుధవారం ఎన్ డి బి ఎల్ ఫ్యాక్టరీలో సి సి ఐ కొనుగోలు కేంద్రాన్ని మార్కెటింగ్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ జిందె శారద, సెక్రెటరీ గోవింద్, ఫ్యాక్టరీ ఓనర్ బత్తిన కుబేర్నాథ్ లు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా కుబేర్నాథ్ మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గం లో ఉన్న రైతులు పత్తి అమ్మకాలు తీసుకువచ్చే ప్రతి ఒక్క రైతు కూడా అధికారులు సూచించిన విధంగా నియమా, నిబంధనలు పాటించి ప్రతి ఒక్కరికి సహకరించాలని కోరారు. మీరు యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకున్న తర్వాతే పత్తిని ఫ్యాక్టరీకి తీసుకురావాలని పేర్కొన్నారు. రైతులు తీసుకువచ్చే పత్తిలో అధికారులు సూచించిన తేమ శాతం కంటే ఎక్కువగా ఉంటే కొనుగోలు చేయరని తెలిపారు. కావున ప్రతి ఒక్క రైతు కూడా దీనిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సీసీఐ అధికారులు రైతులు పాల్గొన్నారు.



## వరద ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే..



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం నందిపల్లి గ్రామంలో మెంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు పాలేరు వాగు పొంగిపొర్లి వరద నీరు ఇళ్లల్లోకి చేరడంతో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మండల అధికారులతో కలిసి పర్యటించారు. బుధవారం గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించారు. అధికారులు ప్రజలకి అందుబాటులో ఉండి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలెవరు అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రెవెన్యూ, పోలీస్, తదితర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడి పరిస్థితులను పర్యవేక్షించాలని తెలిపారు.వీరి వెంట కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఎస్సై ఎన్ రామ్మోహన్ రెడ్డి, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కౌన్సిలర్ వెల్లాల లలితమ్మకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

### తన వార్డు ప్రజల కోసం సొంత నిధులతో అభివృద్ధి పనులు.





**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 29** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలోని మట్టి రోడ్డుకు ఇరువైపులా సిమెంటు రోడ్లు డ్రైనేజీలు లేకపోవడం వల్ల విపరీతమైన ముళ్ళకంప చెట్లు పెరిగి రోడ్డుపైన నడవడానికి వీలు కావడం లేదు అని కాలనీ యువకులు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ దృష్టికి తీసుకువెళ్ళిన వెంటనే స్పందించి సొంత నిధులతో జెసిబి ఏర్పాటు చేసి ముళ్ళకంపచెట్లు తొలగించడమే కాకుండా రోడ్డుకు ఇరువైపులా తాత్కాలిక డ్రైనేజీ ఏర్పాటు చేసి వర్షాల వల్ల నిల్వ ఉన్న నీరు బయటకు వెళ్ళే ఏర్పాటు చేయించారు.అడిగిన వెంటనే స్పందించిన కౌన్సిలర్ లలితమ్మ కు వార్డు ప్రజలు మరియు యువకులు వడ్డే అశోక్, వాల్మీకి వినోద్, శశిధర్,అమరేష్, ధనుష్, జనార్ధన్, కల్యాణ్,ముకుంద, సురేష్, రఘు, మహేష్, శకుంతల,తాయమ్మ, ఆదిలక్ష్మీ,తాయప్ప, సరస్వతి మొదలైన వారందరూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు నూర్జహాన్, పరుశురాం పాల్గొన్నారు.

## అప్పర్ సాగిలేరు ప్రాజెక్టును సందర్శించిన బద్వేల్ డివిజనల్ అధికారి చంద్రమోహన్



**కలసపాడు అక్టోబర్ 28 (పల్లె వెలుగు)** కలసపాడు మండలంలోని ఎగువ తంబళ్లపల్లె గ్రామ సమీపాన అప్పర్ సాగిలేరు ప్రాజెక్టు కు దాదాపుగా నాలుగు అడుగుల మేర వరద నీరు ప్రవాహించడంతో సగిలేరు పరిసర ప్రాంతా ప్రజలకు ముందస్తు చర్యలకు భాగంగా కలసపాడు మండల పరిధిలోని పునరావస కేంద్రాన్ని ఏర్పాటు చేసి సిద్ధంగా ఉన్నాయని మండల తాసిల్దార్ మధురవాణి డిప్యూటీ తాసిల్దారు మోహన్ రాజు పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డీ శ్రీనివాస్ క లసపాడు ఎస్ఐ తిమోతి తెలిపారు. తుఫాను కారణంగా ఎటువంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా బద్వేల్ డివిజనల్ అధికారి చంద్రమోహన్ ఇరిగేషన్ అధికారులు మల్లికార్జున్ పోరుమామిళ్ల సోషల్ ఆఫీసర్ డ్రామా పిడి ఆదిశేషారెడ్డి పోరుమామిళ్ల తాసిల్దారు చంద్రశేఖర్ రెడ్డి అప్పర్ సాగిలేరు ప్రాజెక్టును సందర్శించి సగిలేరు ప్రాజెక్టు గురించి సున్నంగా పరిశీలించి గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వలన ఎగువ ప్రాంతమైన ప్రకాశం జిల్లా గిద్దలూరు నల్లమల్ల అటవీ ప్రాంతం నుంచి ఎక్కువ మోతాదులలో వర్షంపు నీరు నమోదు ఆవడం వలన వరద నీరు ఎక్కువ గా మోతాదులో అయే అవకాశం ఉందని అప్పరు సగిలేరు ఈ పరిసర ప్రాంతాలలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తుచర్యలు చేపట్టారు.



## కామాక్షి నగర్లో నిలువ ఉన్నా వర్షపు నీరు పట్టించుకోనీ పంచాయతీ అధికారులు

### కాలనీవాసులకు వర్షపు నీరు లో వెళ్లాల్సిందే అటు వెళ్లలేక తీవ్ర ఇబ్బంది పడుతున్న వైనం





**కలసపాడు అక్టోబర్ 28( పల్లె వెలుగు)** కలసపాడు మండలంలోని కలసపాడు గ్రామంలో కామాక్షి నగర్ రెండు అడుగులు మేర వర్షపు నీరు నిలవ ఉండటం వలన ఆ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంతో డ్రైనేజ్ అనేది నిర్మించకపోవడంతో ఇలాగా వర్షపు నీరు నిల్వ ఉందని స్థానికులు ఆరోపణ . ఇప్పటికైనా పంచాయతీలు అధికారులు చర్యలు తీసుకుని ఈ నిల్వ ఉన్న వర్షపు నీరును తొలగించాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిషత్తు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న అభివృద్ధి కి నోచుకోని కామాక్షి నగర్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని కాలనీలోని డ్రైనేజ్ కాలువలను నిర్మాణం ఏర్పాటు చేయాలని స్థానికులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. పంచాయతీ అధికారులు ఇంటి పనులు కులాయి పన్నుల వసూలు చేయడంలో ఉన్న శరదా అభివృద్ధి చేయటంలో లేదని కామాక్షి నగర్ కాలనీ నివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


# ఆత్మకూరులో మొంథా తుఫాన్ వర్ష బీభత్సం





**ఆత్మకూరు,29,అక్టోబర్, పల్లెవెలుగు,** నంద్యాల జిల్లాఆత్మకూరు మండలం లో మొంథా తుఫాను తీవ్ర ప్రభావం చూపింది. ఆత్మకూరు డివిజన్ పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో కుండపోత వర్షం కురవడంతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించాయి. ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పైమొదా తుఫాన్ ప్రభావం అధిక స్థాయిలో చూపించింది.ఆత్మకూరు డివిజన్లోని పలు మండలాలలో అతి భారీ వర్షపాతం నమోదయింది. నల్లమల అడవుల్లో కుండపోత వర్షాలకు సెలయేర్లు పొంగిపల్లి కర్నూలు- గుంటూరు రహదారిలో వాహనాల రాకపోకలకు రోళ్ళ పెంట వద్ద అంతరాయం ఏర్పడటం వలన ఆత్మకూరు నుంచి శ్రీశైలం, విజయవాడ, దోర్నాల, మార్కాపురం, ఒంగోలు ప్రాంతాలకు బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. ఆత్మకూరు నుంచి నల్లమల ఘాట్ రోడ్డు కుండా దోర్నాల వెళ్లే వాహనాలను అన్నింటిని నంద్యాల, గిద్దలూరు, మార్కాపురం మీదుగా మళ్ళించారు. ఆత్మకూరు లో ఏకధాటిగా భారీ వర్షాలకు గుండ్లకమ్మ, భవనాసి వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. కొత్తపల్లి మండలంలో శివపురం పెద్దవాగు ఉధృతంగా ప్రవహిం చి 11 గ్రామాల కు రాకపోకలు నిలిచి పోయాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే అతిపెద్దదైన సిద్దాపురం చెరువు 21 అడుగులు పూర్తిగా నిండి అలుగు పారడంతో కర్నూల్-విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై వరద నీరు చేరింది. సిద్దాపురం చెరువు కట్టకు ప్రమాదం పొంచి ఉందని రైతులు భయాందోళన చెందడంతో వెలుగోడు తెలుగు గంగ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే చెరువు కట్టను పరిశీలించారు. తెల్లవారుజామున ఒక్కసారిగా వరద నీరు ఆత్మకూరులోకి ప్రవేశించడంతో ఇందిరానగర్, గరీబ్ నగర్, ఏకలవ్య నగర్, ఆర్డిటి కాలనీ, రహమత్ నగర్ లోతట్టు ప్రాంతాల్లో 2000 పైగా ఇళ్ళు నీట మునిగాయి. సహాయ చర్యలలో ఆత్మకూరు మునిసిపాలిటీ అధికారులు విఫలమయ్యారని, వరద నీటిని చూస్తూ ఉన్నారే కానీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని బాధితులు ఆగ్రహిస్తున్నారు. నంద్యాల జిల్లాలో ప్రధానంగా రైతులుకు మరియు రహదారులకు నష్టం భారీ వాటిల్లింది. ఆత్మకూరు మార్కెట్ యార్డ్‌లో కరివేన, కృషా?పురం రైతులు ఆరబెట్టుకున్న మొక్కజొన్న ధాన్యం పూర్తిగా వర్షానికి తడిసి కొట్టుకుపోయింది. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. వడ్ల రామాపురంలోని రెండు మల్లమ్మ చెరువులకు గండుపడడంతో రైతులే పూడ్చుకొనే ప్రయత్నం చేశారు. భవనాసి, గుండ్ల వాగులు, నల్లమల సెలయేర్లు ఉప్పొంగడం వల్ల రెవెన్యూ డివిజన్లో 90 గ్రామాలు తుఫాను తాకిడికి విలలాడాయి. సిద్దాపురం చెరువు అలుగు పారడం వల్ల జాతీయ రహదారిపై రాకపోకలు ఆగిపోయి, విజయవాడ, శ్రీశైలం వంటి ప్రాంతాలకు బస్సులు నిలిపివేశారు ఆత్మకూరు మున్సిపాలిటీలోని పలు లోతట్టు కాలనీల్లోకి వరద నీరు చేరి ఇళ్లకు నష్టం వాటిల్లింది. జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, రెవెన్యూ, పోలీస్ అధికారులు వరద ప్రాంతాల్లో పరిస్థితులను సమీక్షిస్తున్నారు. తెల్లవారుజాము నుంచి బాధితులు భయాందోళనలకు గురయ్యారు. మొదా తుఫాను తాకిడికి ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ లో భారీ స్థాయిలో రైతులు పంట నష్టం వాటిల్లినందన ప్రభుత్వం ఆర్థిక సహాయం ప్రకటించాలని రైతులు కోరారు.





## బీసీల 42 శాతం రిజర్వేషన్ సాధనకై చలో హైదరాబాద్

### నియోజకవర్గ ప్రెసిడెంట్ పుల్యాల భగత్

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 29** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి పుల్యాల భగత్ హాజరై పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ 2585 కులాలుగా విడిపోయి ఉన్నటువంటి బీసీ సమూహాన్ని ఐక్యం చేయడం కోసం రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకోవడం కోసం ఏర్పడినటువంటి పార్టీ బహుజన సమాజ్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనలో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమం నవంబర్ 1న నిర్వహించడం జరుగుతున్నది కావున గ్రామ గ్రామాన ఉన్నటువంటి బీసీ సోదరులందరూ సబండ వర్గాల ప్రజానీకం ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు బహుజన్ సమాజ్ పార్ట ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బొచ్చు తిరుపతి, మండల అధ్యక్షుడు చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు మనోజ్, రత్న భాస్కర్, గ్రామ ప్రజలు పాల్గొనడం



## భారీ వరద నీరు చేరికతో నిండిన చెన్నంపల్లి చెరువును అధికారులతో కలిసి సందర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

### ముంపు గ్రామ ప్రజలకు అప్రమత్తత

### ముంపు సంభవించే గ్రామాలను పునరావాసాలకు చేర్చాలని ఆదేశం

### పునరావాసంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని వెల్లడి



**బద్వేల్ అక్టోబర్ 28 (పల్లె వెలుగు )** మొంథా తుఫాన్ తో రాష్ట్రంలో భారీ వరదల వర్షాలతో బీభత్సం సృష్టిస్తుంది. బద్వేల్ నియోజకవర్గం లో కురిసిన వర్షంతో చెన్నంపల్లి చెరువుకు భారీగా వరద నీరు చేరుతుండడంతో బద్వేల్ మాజీ విజయమ్మ మంగళవారం నాడు ఇరిగేషన్ అధికారులు, బద్వేల్ ఎమ్మార్వో తో కలిసి చెన్నంపల్లి చెరువును పరిశీలించారు. అనంతరం విజయమ్మ మాట్లాడుతూ.... ఆకస్మికంగా కురిసిన వర్షంతో భారీ వరద నీరు చేరి చెన్నంపల్లి చెరువు ప్రమాద స్థాయికి నిండిందన్నారు. వరద నీరు ఇంకా అధికంగా చేరితే చెన్నంపల్లి చెరువు కింది గ్రామాలైన పంగవాండ్లపల్లి, తొట్టిగారిపల్లి, బోవిల్ల వారి పల్లి, ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. అవసరమైతే గ్రామ సచివాలయాలను, ఇతర ప్రభుత్వ భవనాలను పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేసి ప్రజలను అందులోకి తరలించాలని ప్రజలకు కావాల్సిన నిత్య

## మంత్రివర్గ ఉప సంఘం ఆదోనిలో పర్యటించాలి

### నూర్ అహ్మద్ ఆదోని జిల్లా సాధన కన్వీనర్.



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 29** మంత్రి వర్గ ఉప సంఘం పర్యటించకుండానే ఆదోని జిల్లా ఏర్పాటు ప్రతిపాతన పక్కన పెట్టటం బాధాకరం అని నూర్అహ్మద్ ప్రకటించారు. ఈ అన్యాయాన్ని ఆదోని ప్రాంత ప్రజలు జీరి?ంచుకోలేకున్నారు. ఆదోని ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన ఆదోని జిల్లా ఏర్పాటు కోసం ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు కరుణించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. బీహార్ కంటే వెనుకబడిన ప్రాంతమైన ఆదోని ప్రాంతాన్ని ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయటం కోసం మంత్రి వర్గ ఉపసంఘం ఆదోనిలో పర్యటించాలని ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతి పత్రం సమర్పించారు. పదహారు లక్షల మంది ఆదోని ప్రాంత ప్రజల హక్కు అయిన ఆదోని జిల్లా ఏర్పాటు కోసం కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారిని ప్రత్యక్షంగా కలిసి నూర్ అహ్మద్ వినతి పత్రాలు సమర్పించటం జరిగింది. ఆదోని జిల్లా ఏర్పాటు చేయకపోతే రాజకీయంగా అధికార పక్షాలు దెబ్బతింటాయని హితైషిగా హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సమితి మండల కన్వీనర్ నరేంద్ర యాదవ్, షకీల్, అయ్యాలి డిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉదయ్, బాలు మహానాడు విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి,షకీల్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్ర నదిపై మేలిగనూరు దగ్గం వరద కాలువ నిర్మించాలి

### వేదవతి ప్రాజెక్టు వెంటనే పూర్తి చేయాలి.


### అక్టోబర్ 31న జరుగు సదస్సును జయప్రదం చేయండి.



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 29** కౌతాళం మండలం మేలిగనూరు దగ్గర తుంగభద్రా నదిపై వరద కాలువ నిర్మించాలని, ఆదోని మండలంలోని కొండలలో ఇస్వి, సుల్తానాపురం, కపటి చెరువులను నింపాలని,తక్షణమే వేదవతి ప్రాజెక్టు పనులు ప్రారంభించి ఆదోని మండలానికి సాగునీరు మరియు త్రాగునీరు అందించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అక్టోబర్ 31వ తేదీన అదొనిలోని సుందరయ్య భవన్ లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న మండల కార్యదర్శి వర్గ సభ్యులు డి రామాంజనేయులు ఎం. ఉచ్చిరప్ప, ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదోని మండలంలో సారవంతమైన భూములు ఉన్నప్పటికీ సాగునీరు లేక రైతుల కేవలం వర్షాధారంపై ఆధారపడి పంటలు పండిస్తున్నారని వర్షాకాలం ముగిసిన వెంటనే కూలీలతో పాటు రైతులకు కూడా వేరే ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో సాగునీటి ప్రాజెక్టుల కోసం జరిగే పోరాటానికి ఆదోని మండలంలోని ప్రజాప్రతినిధులు రైతులు కూలీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే వెంకటేశ్వర్లు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు కాంగ్రెస్ లో భారీగా చేరికలు.

### ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ద్యేయం.. కసిరెడ్డి



**కల్వకుర్తి అక్టోబర్ 29, పల్లె వెలుగు దినపత్రిక:** కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. రావిచేడ్ గ్రామానికి చెందిన బిజెపి మరియు బీఆర్ఎస్ నాయకులు జగన్ చారి, విక్రమ్ చారి, వినోద్ చారి, బ్రహ్మచారి, సునీల్, ఉపేందర్, రాకేష్ రెడ్డి, శివాజీ, ముజీబ్, గౌసొద్దీన్, మహేష్, శ్రీను, ప్రవీణ్, మార్చు రాజు, నరేష్, ముఖేందర్, దేవేందర్, చింతకింది దేవేందర్, శివ, శివారెడ్డి, చంద్రయ్య లు బుధవారం గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆమనగల్లు కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ ఆయిల శ్రీనివాస్ గౌడ్, కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు కోటి సంతకాల సేకరణ





## రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి మధుసూదన్ రెడ్డి.

**మహానంది, పల్లె వెలుగు** వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు గాజులపల్లె వైయస్సార్సీపీ నేత, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శిగా కొండా మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి పార్టీ కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కోటి సంతకాల కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం,విద్యను కాపాడేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుతో, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమం చేపట్టామన్నారు.వైసీపీ హయాంలో ప్రజా ప్రయోజనార్థం తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందించాలని ఆశయంతో ప్రారంభించడమే కాకుండా 5 కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర?యాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.పీపీపీ విధానంలో ప్రైవేట్ పరం చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గం అని, దాన్ని ప్రజలు అందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం పేదల ఆరోగ్య హక్కును కాలరాయడమేనన్నారు. ఈ కళాశాలలు పేద విద్యార్థులకు ఆశాకిరణాలని, వాటిని ప్రైవేటుపరం చేస్తే, మన పిల్లలు డాక్టర్లు అయ్యే కలలు కలలుగానే మిగిలిపోతాయని తక్షణమే ప్రభుత్వం ఈ నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంటి, వైసీపీ నాయకులు బొజ్జయ్య, రామక ృష?, రమణ, తదితరులు పాల్గొన్నారు.



## బద్వేల్ నియోజకవర్గం మాల మహానాడు నాయకులు మరియు కార్యకర్తలు ప్రతి కుటుంబానికి బెడ్ షీట్లు పంపిణీ.



**కాశినాయన మండలం అక్టోబర్ 28 (పల్లె వెలుగు)** కడప జిల్లా,బద్వేల్ నియోజకవర్గంలోని శ్రీ అవధూత కాశి నాయనమండల పరిధిలోగల సావిశెట్టిపల్లె మాలవాడలో సుమారు 40 కుటుంబాలు 30 సంవత్సరాల క్రితం నిర్మించబడిన మట్టిమిద్దెలలో నివాసం ఉంటున్నారు.అయితే మ్నెంతా తుఫాన్ ప్రభావంతో నాలుగు రోజులపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఇళ్లలోనికి నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో ప్రభుత్వ అధికారులు ప్రత్యామ్నాయంగా పునరావాస కేంద్రాలకు తరలించారని మాల మహానాడు %బూ౫ఖచీ% మండల అధ్యక్షులు మోటపోతుల యవాను ద్వారా సమాచారాన్ని అందుకున్న మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు జేష్టాది భాస్కర్, బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు జక్కుల కిరణ్ జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ,జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి గారి ఆదేశాల మేరకు గ్రామంలోని వరద బాధిత కుటుంబాలను పరామర్శించి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏవైనా దళితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం చేసి పక్కా గృహాలు కల్పించి,ప్రతి కుటుంబానికి వ్యవసాయ భూమి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బేరి అహరోన్,మండల అధ్యక్షులు మోటపోతుల యవాను,మోటపోతుల విజయరాజు,వరకుమార్,రవి,జార్జి,రాజు సల్మాన్రాజు,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేటు.

## ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించాలి. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్.

**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 29** ప్రభుత్వ వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థుల ఆశలను కూటమి ప్రభుత్వం చిద్రం చేస్తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ విమర్శించారు ఈరోజు కర్నూల్ నగరంలో సుందరయ్య భావనందు ముఖ్య నాయకులు సమావేశంలో మాట్లాడుతూ ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా భవిష్యత్తులో అందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తామని తెలిపారు.ప్రభుత్వం గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్న ఉద్దేశంతో ఆదోని ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కళాశాల పనులను నిలిపివేసి పీపీపీ(పబ్లిక్ ప్రైవేటు పార్ట్నర్షిప్ ) పద్ధతిలో కొనసాగించడానికి క్యాబినెట్ తీర్మానం చేయడం అన్యాయమన్నారు. ప్రైవేటీకరణతో పేదలకు వైద్యం అందే పరిస్థితి ఉండదని ప్రభుత్వమే వైద్య కళాశాలను నడపాలని డిమాండ్ చేశారు. పీపీపీ విదానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన సెలైాసేన్స్ పద్ధతిపైన తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో రద్దు చేస్తామని ప్రకటించారు కానీ ఇచ్చిన హామీపైన ఎందుకు నోరు మెదపడం లేదని వాపోయారు.అధికారంలోకి రాకముందు ఒక మాట వాచ్చాక వాటి ఊసెత్తకపోవడం కూటమి ప్రభుత్వపు వైఖరిగా ఉందన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం వైద్య విద్య ప్రయివేటీకరణ ఆలోచనలను వెనక్కి తీసుకోవాలని, ఎన్ఎంసికి రాసిన లేఖను వెనక్కి తీసుకోవాలని, సెలైాసేన్స్ విధానాన్ని రుద్ద చేస్తామని ఇచ్చిన హామీని అమలు పరచాలని కోరారు. మెడికల్ కళాశాల భవనాల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి, ఉచిత వైద్య విద్యను అందించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సాయి ఉదయ్ , ప్రధాన కార్యదర్శి రంగప్ప, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, అంజి, అబూబకర్ జిల్లా నాయకులు రాము, ఆర్యన్ , కాజా తదితరులు పాల్గొన్నారు.



## డివైఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో రూపరాంపేట, మొండివాడలో పర్యటన.

### మొండివాడలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలి.



**బద్వేల్ అక్టోబర్ 28 (పల్లె వెలుగు)** 2025 అక్టోబర్ 29వ తేది నాడు రెండవ వార్డు రూపరంపేట ,మొండివాడలో డివైఎఫ్ఐ, కెవిపిఎస్ పట్టణ కమిటీల ఆధ్వర్యంలో పర్యటించడం జరిగింది. స్థానిక ప్రజలు పర్యటన బ ృందానికి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడం జరిగింది. ఈ సందరరేగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య లు మాట్లాడుతూ రూపరంపేట, మొండివాడలో నివాసం ఉన్న దాదాపు 40 కుటుంబాలు 60 సంవత్సరాల నుండి అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని, ఇంటి పన్ను, నీటి పన్ను ,కరెంటు బిల్లులు చెల్లిస్తున్న వారి సమస్యలు పరిష్కరించే నాథుడు లేడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 20 కుటుంబాలు పైబడి ఇల్లులు చిన్నపాటి వర్షానికి కారుతున్నాయని, వానాకాలం వస్తే వారు అనేక ఇబ్బందులు పడుతున్నామని బ ృందం ద ృష్టికి తీసుకురావడం జరిగింది. ఓట్ల కోసం రాజకీయ నాయకులు మా కాలనీలో కొచ్చి ఓట్లు వేయమని అడిగి మాకు ఓట్లు వేస్తే మీ ఇండ్లకి పట్టాలు ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పి మా చేత ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత ఇటువైపు చూసే నాథుడే లేడని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము దాదాపు 60 సంవత్సరాలు పైబడి ఇక్కడే నివాసమున్న అనేక తపాలుగా ఎమ్మార్వోలకు, ఆర్డిఓ లకు మాకు పక్కా బిల్డింగులు పట్టాలు ఇవ్వాలని అర్జీలు పెట్టుకున్న ఇంతవరకు ఒక పట్టాగానే ఒక బిల్డింగ్ గాని ఇచ్చినటువంటి పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి మా ఇండ్లకు ఇంటి పట్టాలతో పాటు పక్క గ ృహాలు కూడా మంజూరు చేయించాలని మేము అధికారులను కోరుచున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టాల మంజూరు చేయకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పేద ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు చేపడుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కె.బాబు,కె.శివ, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష- కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్, సురేష్, సహాయ కార్యదర్శి సుధాకర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవరం మండలంలో భారీ వర్షం.

## పొంగి ప్రవహించిన వాగులు వంకలు. నిలిచిన రాకపోకలు. దెబ్బతిన్న వరి, మొక్కజొన్న, జొన్న పంటలు.

**రుద్రవరం. పల్లె వెలుగు :** తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. దీంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరి మొక్కజొన్న, జొన్న పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. మండలంలో దాదాపు 10 సెంటీమీటర్లు వర్షపాతం నమోదు కావడంతో వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. పంట పొలాలలో నీరు నిలిచి పంటలు దెబ్బతిన్నాయి. పేరూరు, చిలకలూరు, ఎర్రగుడిదిన్నె గ్రామాల సమీపంలో వక్కిలేరు వాగు ఉధ ృతంగా పొంగి ప్రవహించడంతో పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే శిరివెళ్ల - రుద్రవరం గ్రామాల మధ్య వాగులు పొంగి ప్రవహించడంతో నంద్యాల రుద్రవరం కు పూర్తిగా రాకపోకలు నిలిచాయి. భారీ వర్షాల కారణంగా ఆలమూరు గ్రామ సమీపంలో వాగు పొంగి ప్రవహిస్తూ ఉండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో ఎంపీడీవో భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు కార్యదర్శి పాములేటి ట్రాక్టర్ సహాయంతో ప్రయాణికులను వాగును దాటించారు. అలాగే ముత్తలూరు చిలకలూరు తదితర గ్రామాలలో మట్టి మిద్దెలు దెబ్బతినడంతో అందులో నివసిస్తున్న వారిని పునరావస కేంద్రాలకు తరలించినట్లు తహసిల్దార్ ధోని ఆగ్రొడే తెలిపారు. గ్రామాలలో త్రాగునీరు పారిశుద్ధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు పనులు చేపట్టాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి కార్యదర్శులను ఆదేశించారు. చిలకలూరు గ్రామంలో మట్టిమిద్దే లో నివసించే వారిని స్థానిక ప్రాథమిక పాఠశాలలో పునరావాసం కల్పించారు. వీరికి భోజన వసతులను టిడిపి నాయకుడు ముళ్ళ రజాక్ కల్పించారు. చిలకలూరు- పేరూరు గ్రామ సమీపాలలో గత 10 రోజుల క్రితం సాగుచేసిన జొన్న వర్షపు నీరు చేరి జొన్న పూర్తిగా దెబ్బతినింది. ఉద ృతంగా ప్రవహిస్తున్న వాగుల దగ్గర ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేసి అక్కడ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎస్సై మహమ్మద్ రఫీ వాగు వంకల ఉధ ృతిని గమనిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ తమ సిబ్బందితో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం....

**రుద్రవరం. పల్లె వెలుగు :** తమతోపాటి చదువుకొని అనారోగ్యంతో మ ృతి చెందిన తన తోటి స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవడానికి తోటి స్నేహితులు ముందుకు వచ్చారు. మండల కేంద్రం రుద్రవరం ఎస్సీ కాలనీకి చెందిన కె.పి.ఆర్.ఎస్ చంద్రశేఖర రావు ( చిట్టి) గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మ ృతి చెందారు. ఇది తెలుసుకున్న రుద్రవరంలోని కన్యకా పరమేశ్వరి ఉన్నత పాఠశాలలో1983 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న తోటి విద్యార్థులు అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చి రూ33 వేల నగదు నిత్యావసర సరుకులను మిత్రుని భార్య చంద్రకళకు అందజేశారు. 1983 బ్యాచ్ తరపున అందజేసిన మిత్రులు బాల గుర్రప్ప, ఆనందబాబు, బండా రు బాలరాజు, టి ఏ నరసిం హారావు, ఎస్ సుబ్బరా యుడు, హుస్సేన్ సా , ఎల్లా లు కలిసి మిత్రుని ఇంటి దగ్గ రకు వెళ్లి నగదు సరుకులు అందజేశారు. తోటి స్నేహితుడు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఆదుకోవడానికి స్నేహితులు ముందుకు రావాలన్నారు.



## వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి......ఏపీ రైతు సంఘం.

**రుద్రవరం.పల్లె వెలుగు :** రుద్రవరం మండలంలో అధిక వర్షాల వల్ల వరి, మొక్కజొన్న పంటలు నష్టపోయి న రైతులకు ఎకరాకు రూ40,000 ల నష్ట పరిహారంచెల్లించి, రైతుల్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షుడు టీ . గురెడ్డి, రైతులు గురుమూర్తి ,ఇట్టే పుల్లయ్య, ఫకీరయ్య, ప్రసాద్, సురేంద్ర, సుబ్బారెడ్డి కోరారు. బుధవారం రుద్రవరం సమీపంలో అధిక వర్షాల వల్ల పడిపోయిన వరి పంటను పరిశీలించారు. అనంతరం గురెడ్డి మాట్లాడుతూ మండలంలో సుమారు 1250 ఎకరాల్లో మొక్కజొన్న పంట చేతికి వచ్చే దశలో అధిక వర్షాల వల్ల నేలకొరిగి, నీళ్లలో కంకులు తడిసిపోయి మొలకలు వచ్చాయని, అదేవిధంగా కళ్ళాల్లో ఆరబోసుకున్న మొక్కజొన్నలు కూడా టార్పాలిన్ పట్టల కింద వేడెక్కి, రంగు మారిపోయి, మొలకెత్తి నాయని, అలాగే కోత దశకు వచ్చిన వరి పూర్తిగా నేల వాలటం వల్ల దిగుబడి పూర్తిగా తగ్గిపోయే పరిస్థితి ఉన్నది. అందువల్ల మండల వ్యాప్తంగా వివిధ రకాల పంటలు వేసిన రైతులందరూ తీవ్రంగా నష్టపోతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వర్షాల వల్ల పంట నష్టం జరిగినా ప్రతి రైతుకు ఎకరాకు నష్టపరిహారంగా ఇవ్వాలని, పంటల బీమాను అమలు చేయాలని, అరకొర ఉన్న పంటను అమ్ముకోవడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రం వెంటనే ఏర్పాటు చేసి, మద్దతు ధరలకు రైతుల వద్ద ఉన్న మొత్తం పంటను వెంటనే కొనుగోలు చేయాలని తద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలనివారు డిమాండ్ చేశారు.



## అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటాం : ఎస్పీ జానకి

**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 29 పల్లె వెలుగు:** మహబూబ్ నగర్ భారీ వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా చెరువులు, వాగులు, వంకలు కుంటలు పొంగి పొర్లుతున్నాయని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని ఎస్పీ జానకి భరోసా కల్పించారు. జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని పెద్ద చెరువు, రామయ్య బౌలి, ట్యాంకుబండ్, ఎర్రకుంట చెరువులు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో ఆమె స్వయంగా పరిశీలించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ లకు అవసరమైన అన్ని చర్యల గురించి పలు సూచనలు చేస్తూ, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పొంగిపొర్లే చెరువులు, వాగులు,వంకల నీటి ప్రవహాల దగ్గరకు వెళ్ళకూడదని, చేపల వేటకు, సెలీ౦లు దిగేందుకు ప్రయత్నించకూడదని చిన్న పిల్లలు, వ ృద్ధులు నీటి ప్రాంతాల వద్దకు వెళ్లనీయకూడదని, వర్షపునీరు ఎక్కువగా చేరిన రోడ్లు, లోతైన మడుగులు, డ్రైన్లను దాటే ప్రయత్నం చేయకూడదని ఆమె హెచ్చరించారు. అలాగే అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని చెరువులు, వాగుల పరిస్థితి నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.



## ఆలమూరు గ్రామ సమీపంలో ట్రాక్టర్ సహాయంతో ప్రయాణికులను వాగు దాటిస్తున్న పంచాయతీ కార్యదర్శి పాములేటి.

2, ఎర్రగుడుదిన్నె గ్రామ సమీపంలో ఉద ృతంగా ప్రవహిస్తున్న ఒక్కిలేరు వాగు. 3, చిలకలూరు పునరావాస కేంద్రంలో భోజనాలు ఏర్పాటుచేసిన టిడిపి నాయకుడు ముల్లా రజాక్. 4, చిలకలూరు పేరూరు గ్రామ సమీపంలో నీటిలో మునిగిన జొన్న. 5, ఎర్రగుడిదిన్నె గ్రామ సమీపంలో ఒక్కిలేరు వాగు దగ్గర బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్సై మహమ్మద్ రఫీ సిబ్బంది.





# వరద ప్రాంతాల్లో జిల్లాఎస్పీ పర్యటన



**ఆత్మకూరు,29,అక్టోబర్, పల్లెవెలుగు,**ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ లో మో థా తుఫాన్ భారీ వర్షాల బీభత్సం స ృష్టించడంతో ఆత్మకూరు డివిజన్లో 12 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడం జరిగింది.డ్రోన్ కెమెరాతో ఎస్పీ పర్యవేక్షణసిద్ధాపురం చెరువు ప్రమాదకర స్థాయిలోనీటిమట్టం పెరిగి కట్టలు మీదగా నీరు ప్రవహించడంతో అలుగు పారడం గమనించిన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షరాన్ ఆత్మకూరు నుండి గుంటూరు,శ్రీశైలం వైపు వెళ్ళే వాహనాలను నంద్యాల వైపు మళ్లించిప్రమాదాలు జరగకుండాచర్యలు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు పదేపదే సూచించారు.ముఖ్యంగా, కొన్ని గ్రామాలకు రోడ్డు మార్గం తెగిపోవడంతో, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ పరిస్థితిని తెలుసుకోవడానికి డ్రోన్ కెమెరాను వినియోగించారు. డ్రోన్ ద్వారా వరద ప్రవాహాలు, రాకపోకలు నిలిచిపోయిన ప్రాంతాలను గాలిలోంచే పర్యవేక్షించి, సహాయక చర్యలకు తగిన ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు, ఉమ్మడి జిల్లాలో అతి పెద్దదైన సిద్ధాపురం చెరువు ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో ఎస్పీ స్వయంగా అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఆత్మకూరు పట్టణంలోని వరద బాధిత ప్రాంతాల్లోనూ పర్యటించారు.వడ్డ రామాపురం గ్రామానికి రాకపోకలు నిలిచిపోవడంతో, అక్కడ తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయాలని ఎస్పీ పోలీసు సిబ్బందిని ఆదేశించారు.పర్యటన అనంతరం, ఎస్పీ ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. వర్షాల తీవ్రత ద ృష్ట్యా, జిల్లా యంత్రాంగం ఆధునిక పద్ధతులను వాడుతూ అప్రమత్తంగా ఉండాలనిఎస్పీ సునీల్ షరాన్ ఆదేశాలు జారీ చేశారు.ప్రాణనష్టం జరగకుండాసిబ్బంది నిరంతరం నిఘా ఏర్పాటుచేసుకుని విధులు నిర్వహించాలని సూచించారు.

# విద్యార్థుల ప్రతిభా సమావేశం

## ఆదోని నారాయణ పాఠశాలలో స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం.



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 29** ఈరోజు ఆదోని పట్టణంలోని నారాయణ పాఠశాలలో జరిగిన విద్యార్థుల ప్రతిభ కార్యక్రమానికి 3,4 వా తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ముఖ్య అతిథులుగా ఏజీఎం రమేష్ మరియు ఈ చేంజెస్ కోఆర్డినేటర్ ప్రియాంక, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ జైబ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆదోని నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భవిత పౌరులని ఒక్కొక్క విద్యార్థి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడం ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ముందు మాట్లాడడం ద్వారా విద్యార్థులు తమ ఆత్మ విశ్వాసం పెంచుకుంటారని లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మన మెడికల్ కాలేజీలు- హస్పెటల్స్ లను రక్షించుకుందాం...

**- మండల వైస్సార్సీపీ సీనియర్ నాయకులు నవీన్ కుమార్ రెడ్డి.**

**- పేద విద్యార్థుల భవిష్యత్తుకు వైయస్సార్సీపీ అండగా ఉంటుంది- విద్యార్థి విభాగం తాలూకా అధ్యక్షుడు దయ్యాల మహబూబ్...**



**( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం అక్టోబర్ 29 :-** "వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం" కోసం వైయస్సార్సీపీ పార్టీ రాష్ట్ర అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గం శాసనసభ సభ్యులు వై బాలనాగిరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్ఇసి మెంబర్ ఆర్ పురుషోత్తం రెడ్డి, పెద్దకడబూరు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ బి.చంద్రశేఖర్ రెడ్డి సూచనలతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బుధువారం మండల వైస్సార్సీపీ సీనియర్ నాయకులు నవీన్ కుమార్ రెడ్డి, విద్యార్థి విభాగం తాలూకా అధ్యక్షుడు దయ్యాల మహబూబ్, విద్యార్థి విభాగం మండల సహాయ కార్యదర్శి ఎస్.రాజు, వైసీపీ నేతలు ముక్కరన్నా, అర్లప్ప, ఇసాక్, ప్రసాద్, కొరవ సుందరం, అనిల్, శాంతి మూర్తి, రామాంజిని, తలారి బాబు, బోయ ముని లు కోటి సంతకాల సేకరణలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామ ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలోని 7వ వార్డు నందు ప్రజలకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎంత నష్టపోతారో తెలియజేస్తూ ఈ విషయాన్ని ప్రజలకు వివరించి వారి నుంచి సంతకాలను సేకరించడం జరిగింది... ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు...

# అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ పోలీసు బ్యాండ్ షో

## ఆద్యంతం అలరించిన పోలీసు బ్యాండ్ ప్రదర్శన



**కర్నూలు పల్లె వెలుగు క్రైమ్ అక్టోబర్** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయం - కొండారెడ్డి బురుజు దగ్గర అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సంగీత కార్యక్రమం నిర్వహించారు.అమరవీరుల యొక్క త్యాగాలు , వారి సేవలు ప్రజలకు తెలియజేసే విధంగా పోలీసులు బ్యాండ్ షో రూపంలో తెలియజేశారు. వివిధ రకాల దేశభక్తి గీతాలను, గేయాలు, పాటలు ఆలపిస్తూ, పోలీసు అమరవీరుల యొక్క త్యాగాలను, వారి సేవలను కీర్తి ప్రతిష్టలను గీతాల రూపంలో ఆలపించారు. కర్తవ్య నిర్వహణలో విధిని సైతం ఎదిరించి ప్రాణాలను పణంగా పెట్టిన అమర వీరుల త్యాగాలు మరువలేనివని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జావేద్ , ఆర్ ఎస్సైలు హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి, సురేష్ రెడ్డి , ఎఆర్ పోలీసు సిబ్బంది, సంగీత గాయకుడు హెూంగార్డు శ్యామూల్, ప్రజలు పాల్గొన్నారు.




## రాజ్యాంగం రాసిన మహానుభావుడు,,,,, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,,,,,

**అంబేద్కర్ చేసిన పుణ్యమే మనం లీడర్ గా ఎదుగుతున్నాం**

**పీఎం అయినా సీఎం అయినా కలెక్టరైన రాజ్యాంగం**

**విధానాల ప్రకారమే ప్రజలకు సేవ చేయాలని**

**ఎస్సీ ఎస్టి బీసీ మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించిన**

**ఏకైక నాయకుడు ,,,, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**

**జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కం జానయ్య.**



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 29** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శవాల బుజ్జి బాబు మాదిగ ఆధ్వర్యంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం మూడవ సాంగ్ అనాధ పిల్లల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది . ఈ సందరరేగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ మూడవ సాంగ్ విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లెల గ్రూప్ అధినేత మల్లెల ఆల్ఫ్రాడ్ రాజు హాజరు కావడం జరిగింది ఆయన ఈ సందరరేగా మాట్లాడుతూ పేదెంటుకుసుమం ఆనంద్ రచించి పాడిన సాంగ్ చాలా అదుతేంగా ఉందని ఇలాంటి కుసుమలను మనం ఎల్లవేళలా తోడ్పడాలని ఆయన అన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య ముఖ్య అతిథులుగా రావడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం మూడో పాట అనాధ పిల్లల చేతుల మీద విడుదల చేయడం చాలా అర్షనీయమని రాబోయే రోజుల్లోనూ మూలనబడిన సప్పోగు ఆనంద్ పాటలను ఢిల్లీ ఎర్రకోట గడ్డకు వినిపించడానికి మా వంతుగా క ృషి చేస్తూ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం అంటే ఓ మహా సముద్రం,ఉప్పెనని మరియు జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం అంటే నిప్పుకు చెదలు పట్టవు సత్యం పై కుట్రలు నిలవవు. కాబట్టి రాబోయే రోజుల్లో సామాజికంగా ఆర్థికంగా ఆత్మగౌరవం హక్కులు రాజ్యాధికారం సాధించే దిశగా పయనిస్తూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ చివరి లక్ష్యం ప్రతి చేతికి రాజ్యాంగాన్ని,తుపాకులు అందించడమే లక్ష్యంగా పోరాడుతమని మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాయకుడు రచన, గాయకుడు సప్పోగు ఆనంద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు, బిసి సంఘ నాయకులు కమల్ గణేష్, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు భారతి మరియు జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నుండి గ్రామ నాయకులు ప్రధానంగా జై భీమ్ ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు




## మొంథ తుఫాన్ వలన. తొడ లోతు నీట మునిగిన పంటలు, పరిశీలించిన సిపిఐ బృందం



**పోరుమామిళ్ల అక్టోబర్ 28 (పల్లె వెలుగు)** మొంథ తుపాను వలన వర్రీ , అరటి, టమోటా, బొప్పాయి పంట నష్టపోయిన రైతులను , నష్టపరిహారం అందించాలి తుఫాను వలన దెబ్బతిన్న, పంటలకు , ప్రతి ఎకరాకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్, పంట పొలాలు తోడ లోతు నీళ్లలో మునిగిపోయిన వరి పంట పరిశీలించడం జరిగింది. ఈ సందరరేగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలోని వర్రీ రైతులు పూర్తిగా, వర్షపు నీళ్లకు మునిగిపోయి మొలకెత్తడం, అర కొర్ర వర్రీ పంట కోసుకున్న రైతులు , మగ్గిపోవడం, కుళ్లిపోవడం, పంట కొనుగోలు చేసే వారు కరువైనారు. అలాగే రైతులకు పంట నమోదు సచివాలయం సిబ్బంది చేయకపోవడం, మాకు చదువు రాని వాళ్ళం ,తెలియక చేయకపోవడం జరిగినది , రైతులు లబోదిబోమని ఆవేదన చెందుతున్నారు వెంటనే రైతులు ఇబ్బందులను కూటమి ప్రభుత్వం గుర్తించి నష్టపోయిన ప్రతి ఎకరాకు నష్టపరిహారంగా నలభై వేల రూపాయలు అందించాలని వారు అన్నారు.అదేవిధంగా కాశి నాయన మండలం లోని, వడ్డమాను ,చిన్నాయ పల్లె,, గ్రామాలలో ఉల్లి రైతులు తీవ్ర ఇబ్బంది పడ్డారు,, అలాగే సావిశెట్టిపల్లె గ్రామంలో ఎస్సీ కాలనీలకు చెందిన 42 కుటుంబాలు ఇల్లు కూలిపోవడం జరిగింది వారికి పక్కా గ ృహాలు కట్టించాలని ,, అరటి రైతులు,ను, ఆదుకోవాలని,, కలసపాడు మండలంలో టమోటా ,వరి పంటలు, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నడం,బి కోడూరు మండలంలో ఇల్లు కూలిపోవడం, పంటలు దెబ్బ తినడం జరిగింది వెంటనే అధికారులు అప్రమత్తమై నియోజకవర్గంలోని నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 40,000, దెబ్బతిన్న ఇండ్లు, యజమానులకు నష్టపరిహారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ ఏరియా సమితిగా అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కేశవ, సనమాల చెన్నయ్య, పిరయ్య,, రైతులు గాలి ప్రసాద్, బాలాజీ, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, హాసన్ వల్లీ తదితరులు పాల్గొన్నారు.




# కూడు గుడ్డ గూడు వసతి లేక వలస వెళుతున్న యానాదులు



**పోరుమామిళ్ల అక్టోబర్ 28 (పల్లె వెలుగు)** పోరుమామిళ్లబీ మండలంలోని అక్కలరెడ్డిపల్లె యానాదులు కూడు గుడ్డ గూడు లేక అవస్థలు పడుతున్నారు. గ్రామం పుట్టినప్పటినుంచి యానాది కాలనీ ఉండేది ఆ కాలనీ నందు సుమారు 20 కుటుంబాలు నివసిస్తూ ఉండేవారు కాలక్రమేనా ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి తమ తమ కుటుంబాలను పోషించుకునే దౌరాగ్యే స్థితిలో ఉన్నామని అదే క్రమంలో నెల్లూరు, కావలి ,వింజమూరు, నంద్యాల ఇతరత్రా సిటీలో నందు తోటల్లో కావలి ,చేపల చెరువులకు కావలి పండ్ల తోటలకు కావలి ఇలా అనేక విధాలుగా జీవనోపాధి పనిలో ఉంటూ సొంత గ్రామానికి వచ్చి ఒకటి లేక రెండు రోజులు ఉందామని వస్తే ఎప్పుడో 20 ఏళ్ల క్రిందట ప్రభుత్వం కట్టించిన ఇల్లు ఎప్పుడు కూలుతుందో అనే భయంతో ప్రాణాలు అరచేతిలో పట్టుకొని నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపామని ప్రస్తుతం మొంతో తుఫాన్ వల్ల ఆ ఉన్న ఇల్లులు పూర్తిగా దెబ్బతిని మూడిల్లులు స్లాబ్ పడిపోవడం కూడా జరిగిందని ఏ క్షణమైన మిగిలిన బిల్డింగులు కూడా స్లాబ్ లు పడిపోయే స్థితిలో ఉన్నాయని తమ బాధను ప్రభుత్వ అధికారులు ఆలకించి మా కాలనీని సందర్శించి మా జీవితాలకు వెలుగులు నింపాలని కోరుకుంటున్నామన్నారు.





# ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు రాకపోకలకు అంతరాయం.





**వెల్దండ అక్టోబర్ 29 పల్లె వెలుగు దినపత్రిక:** మొంతా తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు బైరాపూర్ -వెల్దండ, రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గతంలో కొట్టుకపోయిన బైరాపూర్ బ్రిడ్జి కి తాత్కాలికంగా రెండు గుణాలు వేసి మట్టితో పూడ్చారు. గూణలకు రెండు పక్కల వేసిన మట్టి వాగు ప్రవాహానికి కొట్టుకొని పోయింది . బొల్లంపల్లి గానుగట్టు తండాల మధ్య వాగు ఉధ ృతంగా ప్రవహిస్తుంది . దీంతో వాహనదారులకు మరియు ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.బైరాపూర్ గ్రామంలో లోతట్టు ప్రాంతంలో ఉన్న జగదీష్ అనే వ్యక్తి ఇంటిలోకి భారీగా వరద నీరు ప్రవహించింది. దీంతో ఇంటిలో ఉన్న నిత్యవసర వస్తువులు అన్నీ తడిసి ముద్దాయి కావున అధికారులు తక్షణమే స్పందించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.కావున ప్రజలు ఎవరు వాగులు దాటడానికి ప్రయత్నించవద్దని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా ఇబ్బంది ఉంటే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని వెల్దండ ఎస్సై కురుమూర్తి మీడియా సమావేశంలో పేర్కొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు పక్రియ చేపట్టాలి జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి అక్టోబర్ 29 పల్లె వెలుగు ప్రతినిధి :** జయశంకర్ జిల్లా వ్యాప్తంగా ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయ, సహకార, రవాణా, గ్రామీణాభివ ృద్ధి శాఖాధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుసరించి ధాన్యం కొనుగోలు నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్‌లో మొత్తం 44,396 హెక్టార్లలో వరి పంట సాగు జరిగిందని, దాదాపు 1.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరే అవకాశం ఉన్నందున, గత సంవత్సరం అనుభవాలను ద ృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు, మిల్లర్లకు సూచించారు.జిల్లాలో సహకార సంఘాలు, డిఆర్డీఏ ద్వారా 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి కోతలు ప్రారంభం అవుతున్నందున నిర్దేశించిన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.ప్రతి కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లుపై ధ్రువీకరణ నివేదికలు ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేలా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు తదుపరి తక్షణమే ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో సరిపడ గన్నిసంచులు,టర్పాలిన్‌లు,ఎలక్ట్రానిక్ కాంటాలు, ఎఫ్.ఏ.క్యూ నిబంధనలు, కనీస మద్దతు ధర వివరాలతో రెండు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యంలో రాళ్లు, మట్టి గుల్లలు లేకుండా ప్యాడి క్లీనింగ్ మిషన్లతో శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు జరిగిన వెంటనే ఏపీఎంలు, సహకార సంఘాల సీసీలు రైతుల వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలని, గరిష్టంగా 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు సమన్వయం పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పవర్ పాయింట్ ద్వారా అవగహన కల్పించారు.ఈ సమావేశంలో రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డి ఆర్ డి ఓ బాలక ృష?, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# తేజస్విని జూనియర్ కాలేజీలో షీ టీం అవగాహన సదస్సు



**భూపాలపల్లి అక్టోబర్ 29 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ ఆదేశాల మేరకు భూపాలపల్లి షీ టీం మరియు భరోసా సిబ్బంది సంయుక్తంగా తేజస్విని జూనియర్ కాలేజీలో విద్యార్థినుల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందరరేగా అధికారులు మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులు ఒంటరిగా ప్రయాణించే సమయంలో ఏవైనా సమస్యలు ఎదురైతే మౌనంగా ఉండకుండా వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల నమ్మకాన్ని ప్రదర్శించవద్దని సూచించారు.అదేవిధంగా మానవ అక్రమ రవాణా, మహిళా భద్రత, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, మరియు సైబర్ సెక్యూరిటీ సేవలపై అవగాహన కల్పించారు.ఎటువంటి ఆపద ఎదురైనా 1930 టోల్ ఫ్రీ నంబర్ లేదా షీ టీం వాట్సాప్ నంబర్ 8712658162 ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు.విద్యార్థులు చదువుతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్చుకోవడం అవసరం అని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, కానిస్టేబుల్ ఇరానీ, శ్రీనివాస్, మరియు భరోసా టీం భూపాలపల్లి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో నిండి ప్రవహిస్తున్న గొనవోని చెరువు



**వెల్దండ అక్టోబర్ 29 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రంలో గల గొనవోని చెరువు నిండి అలుగు ఉధ ృతంగా ప్రవహిస్తున్నది. నిండుకుండల నుండి ప్రవహిస్తున్న గొనవోని చెరువుని వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ మాల్యా నాయక్ లు చెరువును పరిశీలించారు. ఈ సందరరేగా వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మొట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఈ చెరువు 2009 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో నిండి మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో నిండిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మొట్ట వెంకటయ్య గౌడ్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ మాల్యా నాయక్, క్రాంతి,ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, గుద్దేటి కిష్టాల్, మట్ట భరత్ గౌడ్, రైతులు చిమ్ముల నందు, శిలా రవి, నాప వెంకటయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.



**వెల్దండ అక్టోబర్ 29 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండలంలో మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన పత్తి ,వేరుశనగ ,వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు, కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్ బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి గ్రామాలలో పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి ప్రభుత్వం వారికి ఎకరాకు 25 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భారీగా కురిసిన వర్షాల వల్ల మండలంలో కొన్నిచోట్ల రోడ్లు దెబ్బతిన్నాయని వెంటనే వాటి మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# చికిత్స పొందుతూ విద్యార్థి మ ృతి..



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 29 పల్లె వెలుగు** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మోలచింతలపల్లి గ్రామానికి చెందిన సూర్తీ (21) నాగర్ కర్నూల్ పట్టణంలోని బీసీ బాలికల వసతి గ ృహంలో ఉంటూ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. విద్యార్థిని మంగళవారం మధ్యాహ్నం ఏడు పేజీల సూసైడ్ నోట్ రాసి వసతి గ ృహం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తోటి విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది పట్టణంలోని జనరల్ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. ఇక చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున మ ృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

# వివాహేతర సంబంధం బయట పడుతుందని హత్య ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 29 పల్లె వెలుగు:** నాగర్ కర్నూల్ : వివాహేతర సంబంధం బయట పడుతుందని ఓ మహిళను హత్య చేసి పెట్రోల్ పోసి హతమార్చాడు ఓ నిందితుడు. అందుకు సంబంధించిన వివరాలను నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ బుధవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. కొల్లాపూర్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన స్వర?లత (32) 14 సంవత్సరాల క్రితం ఒక వ్యక్తితో వివాహం కాగా.. ఏడేళ్ల క్రితం విడాకులు తీసుకొని టైలర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో అదే కాలనీకి చెందిన బజాజ్ ఫైనాన్స్ లో పనిచేసే విజయ్ కుమార్ తో పరిచయం ఏర్పడింది. అది కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది. అయితే విజయ్ కుమార్ మరో అమ్మాయితో మాట్లాడుతున్నట్టు, ఆమెను పెళ్లి చేసుకుంటున్నట్టు స్వర?లతకు తెలిసింది. అప్పటి నుంచి ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఆ అమ్మాయిని మర్చిపోయి తనను పెళ్లి చేసుకోవాలని లేదంటే మనం ఇద్దరం దిగిన ఫోటోలు మీ తల్లిదండ్రులకు చూపిస్తానని విజయ్ కుమార్ ను భయభ్రాంతులకు గురిచేసింది స్వర?లత. దీంతో ఎలాగైనా స్వర?లతను వదిలించుకోవాలనుకున్నాడు. అక్టోబర్ 08న నిన్ను కలవాలని మాట్లాడాలని విజయ్ కుమార్ కు కాల్ చేసింది. తన పల్సర్ బైక్ పై స్వర?లతను ఎక్కించుకొని పెంట్లవల్లి వెళ్లి అక్కడ కొద్దిసేపు గొడవపడ్డారు. ఇక్కడ అందరూ ఉన్నారు సాకలి రాముని గుట్ట పైకి వెళ్లి మాట్లాడుకుందాం అని అక్కడికి తీసుకువెళ్లాడు. మాట మాట పెరిగి స్వర?లత గొంతు నమిలి చంపేశాడు. అనంతరం మంచాలకట్ట గ్రామంలోకి వెళ్లి రెండు బాటిల్ల పెట్రోలు, ఒక సిగరెట్టు, అగ్గిపెట్టె తీసుకొచ్చి ఆమెపై పోసి కాల్చి చంపేసి అక్కడి నుండి వెళ్లిపోయాడు. మూడు రోజుల తర్వాత మంచాలకట్ట గ్రామపంచాయతీ కార్మికుడు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పెంట్లవల్లి ఎస్ఐ రమన్ గౌడ్ ఘటన స్థలానికి వెళ్లి అనుమానస్పద మ ృతి కింద కేసు నమోదు చేశారు. మ ృతురాలు చనిపోయిన నాలుగు రోజుల కు తన తండ్రి నా కూతురు కనిపించడం లేదని ఫిర్యాదు చేశాడు. దాని ఆధారంగా విచారణ చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.

# వరద ప్రభావిత ప్రాంతాలకు ట్రాక్టర్ పై వెళ్లి పరిశీలించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ .



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 29 పల్లె వెలుగు:** మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా మరియు అచ్చంపేట నియోజకవర్గ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అచ్చంపేట నియోజకవర్గం లోని మర్లపాడు తండా గ్రామంలో పలు ప్రాంతాలను ట్రాక్టర్ పై వెళ్లి సందర్శించిన.. టి పి సి సి ఉపాధ్యకులు %d% అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష? ఈ సందరరేగా ప్రజలు మరియు అధికారులతో మాట్లాడుతూ. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షించడం జరిగింది. వివిధ వాగుల్లో వరద ఉధ ృతిని ద ృష్టిలో పెట్టుకుని, అధికారులను అప్రమత్తం చేసి, అవసరమైన జాగ్రత్తల కోసం తగిన ఆదేశాలు ఇస్తూ, ప్రజలు ఆందోళన చెందవద్దు, ప్రభుత్వం మీకు అన్ని విధాలా అండగా ఉంటుంది. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, విద్యుత్ సంబంధిత అధికారులు ఇప్పటికే సహాయక చర్యలు చేపడుతున్నారు. ఇళ్ల నుంచి ఎవరు బయటికి రావద్దు, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో గాని మట్టి ఇండ్లలో గాని, విద్యుత్ స్తంభాల దగ్గర జాగ్రత్తగా ఉండాలని, రెవిన్యూ అధికారులు మరియు ఇరిగేషన్ అధికారులు పోలీసు అధికారులు ప్రభుత్వ అధికారులు అందరు కూడా అప్రమత్తంగా పరిస్థితులను పర్యవేక్షిస్తూ ఉండాలని, ప్రజలు ఎవరు కూడా చెరువులు వాగులు ప్రవహిస్తున్న ప్రదేశంలోకి వెళ్లకూడదని సూచించారు..

# మారుతి కంపెనీలో కొత్తగా లాంచ్ అయిన విక్టోరి స్ కారును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన దశరథ్ నాయక్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 29 పల్లె వెలుగు:** కడ్తాల్ మండల కేంద్రంలో మారుతి షోరూంలో నూతనంగా వచ్చిన మారుతి విక్టోరిస్ కారును మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాక ృష? మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందరరేగా దశరథ్ నాయక్ రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు. తమ పిలుపుమేరకు నూతన కారుని ప్రారంభించడానికి వచ్చిన దశరథ్ నాయక్ ని శాలువాతో సన్మానించారు. అదేవిధంగా షోరూం నిర్వాహకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శారద పాండు నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు నాయక్ నాయకులు మహేష్ షోరూం స్టాప్ మేనేజర్ ఏ వివెన్ రెడ్డి రెడ్డి రఘు శీను రాజు నరేష్ పాల్గొన్నారు

# నూతన ఎస్సై తిమ్మ రెడ్డి ని కలిసిన కనకవీడు టిడిపి నాయకులు,,,,,



**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 29** నందవరం మండలంలో నూతన ఎస్సై తిమ్మారెడ్డి ని కలిసిన కనక వీడు గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న , డీలర్లు దుబ్బన్న , కురువ మునిస్వామి, నరసింహులు, మాన్డొడ్డి ఈరన్న, హనుమంతు, మోజెస్, రెడ్డి, కాషారం, టిడిపి నాయకులు కలిశారు

# 1వ వార్డు లో ఘనంగా కోటి సంతకాల సేకరణ



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 29** ఎమ్మిగనూరు పట్టణంలోని 1వ వార్డు నందు మాజీ పార్లమెంట్ సభ్యురాలు,ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆదేశాల మేరకు 1వ వార్డు కౌన్సిలర్ “ %హా=జ్రూ% పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప “ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ మేధావులు,విద్యార్థులు మరియు ప్రజల నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ కామార్తి నాగేశప్ప %హా=జ్రూ% పార్టీ పట్టణ అధ్యక్షులు కార్యకర్తలు,కమిటీ సభ్యులు,అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నార్ణు

# కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం



**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 29** నందవరం మండలంలోని పెద్దకొత్తిలి, చిన్నకొత్తిలి, గంగవరం, జోహారాపురం గ్రామాల్లో జరిగిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టన కోటి సంతకాల రచ్చబండ' ఉద్యమం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నాయకుడు బుట్టా శివనీలకంఠ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ జె.శివారెడ్డి గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ రచ్చబండలకు రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి , సీనియర్ నాయకులు కేఆర్ రామకోటేశ్వర రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ప్రజల ఆరోగ్యం, విద్యా రంగాలను బలహీనపరిచే కూటమి ప్రభుత్వ కుట్రలకు ప్రతిస్పందనగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన 'ప్రభుత్వ వైద్య కళాశాలలను రక్షించుకుందాం %--% కోటి సంతకాల రచ్చబండ' ఉద్యమం నందవరం మండలంలో విపరీత ప్రజా స్పందనను సంతరించుకుంది. ప్రజా చైతన్యానికి ప్రతీకగా సాగుతున్న ఈ ఉద్యమం పేదల హక్కుల పరిరక్షణకు మహా ప్రజాస్రవంతిగా మారింది నాయకులు మాట్లాడుతూ, “ఈ పోరాటం రాజకీయాల కోసం కాదు, ప్రజల హక్కుల కోసం. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో పేద విద్యార్థుల కలలను నిజం చేయాలనే సంకల్పంతో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు స్థాపించబడ్డాయి. వాటిలో ఐదు ఇప్పటికే ప్రారంభమయ్యాయి, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఆ ప్రజాహిత యోజనలపై గౌరవమే లేదు,” అని విమర్శించారు. ప్రభుత్వ వైద్య విద్యా రంగాన్ని ప్రైవేటు చేతుల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు పేదలపై అన్యాయం చేస్తున్నాయని వారు ఖండించారు. “వైద్య విద్య ధనికులకు మాత్రమే పరిమితం చేయాలన్న కుట్రను తప్పక అడ్డుకోవాలి. వైద్య విద్య, వైద్యం లాభాల వ్యాపారం కాదు ప్రజల ప్రాథమిక హక్కులు,” అని నేతలు అన్నారు.ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి 60 వేల సంతకాల సేకరణ లక్ష్యంగా నిర?యించినట్లు వెల్లడిస్తూ, ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో రచ్చబండలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. “ప్రతి సంతకం ప్రజా స్వరం, ప్రజా ఆశ, ప్రజా ఆవేదనకు ప్రతీక. వైద్య కళాశాలలు పేదల ఆస్తిబీ వాటిని అమ్మే కుట్రను ప్రజా శక్తితో తిప్పికొడదాం,” అని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్, నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు బలరాం యాదవ్, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు చాంద్ భాష, నియోజకవర్గ వాలంటరీ విభాగ అధ్యక్షులు యస్ కె బాబూలాల్, నందవరం మండల కార్యదర్శి బోయ వెంకటేష్, మండల యువజన విభాగ అధ్యక్షులు సూర్యప్రకాశ్ రెడ్డి, సర్పంచ్ శివన్న, సోమన్న, హనుమంతు, మల్లయ్య, థామస్, నరసింహ, నరసింహులు, రాముడు, తెలుగు నాగేంద్ర, తెలుగు నాగేష్, సొట్ట రంగన్న, సంజీవపురం నరసప్ప, రంగారెడ్డి, జై రాంరెడ్డి, రఘు, కోట వీరేష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com